ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
# ప్రజా కలం
Published From Nizamabad
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక
PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 09-09- 2026 సంపుటి: 17, సంచిక: 158, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



2

తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై
## సస్పెన్షన్ వేటు

# తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడ కేసీఆర్

### ఆయన చస్తేనే రాష్ట్రానికి పట్టిన పీడ విరగడవుతుంది
### షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : మాజీ సీఎం కేసీఆర్ చస్తేనే రాష్ట్రానికి పట్టిన పీడ విరగడవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు మంగళవారం అసెంబ్లీ గేటు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడ కేసీఆర్ అని విమర్శించారు. శంకర్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై పలువురు మంత్రులు, అధికార పార్టీ నేతలు సైతం విస్మయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అలా మాట్లాడకుండా ఉ ఒడాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆ వ్యాఖ్యలు తమ పార్టీకి నష్టం చేస్తాయని పలువురు మంత్రులు తెలిపారు.

# లొల్లిపెడితే భయపడను

### హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం

సభలో లొల్లి చేస్తే భయపడనంటూ హెచ్చరిక
స్పీకర్‌ను బెదిరించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం
దళిత వర్గాలపై దాడి చేస్తారా?: శ్రీధర్‌బాబు
కౌరవులకు పట్టిన గతే రేవంత్‌కూ: హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : శాసనసభ స్పీకర్‌గా ఎప్పుడూ శాంతంగా వ్యవహరించే ప్రసాద్‌కుమార్.. మంగళవారం ఉగ్రరూపం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా బీఆర్ఎస్‌ఎల్పీ ఉపనేత హరీశ్‌రావుపై స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా నల్లబ్యాడ్జీలు ధరించి వచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ గారు అటే చూస్తారా? ఇటు చూడరా? మహిళా శాసనసభ్యులపై దాడి జరిగితే స్పందించరా? అంటూ హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. మహిళా సభ్యుల చీరలు లాగితే.. దుర్యోధనుడి వలే వ్యవహరిస్తే స్పందించరా? అంటూ నినాదాలు చేశారు. దీంతో స్పీక ర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆవేశం నాకు ఉండాలి.. నీకు కాదు. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు. నాకుంటుంది ఆవేశం.. నీకు ఎట్లుంటది? నా మాటలు విను. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి అన్నా నాకు గౌరవం. నాకు 8 మంది అక్కాచెల్లెళ్లు. గేటు దగ్గర సంఘటన జరిగిందని సమాచారం రాగానే విచారణకు ఆదేశించాను. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. కానీ, ముందు నా సంగతేంటో చెప్పు" అంటూ హరీశ్‌రావుపై స్పీకర్ మండిపడ్డారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడి, మరికొందరు పోడియంలోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించగా 'మీరు లొల్లి పెట్టినంత మాత్రాన నేను భయపడను' అని స్పీకర్ అన్నారు. మరోవైపు 22ఏపై విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు సభలో బైఠాయించారు. దీంతో సభను 15 నిమిషాలపాటు వాయిదా వేశారు.

**క్షమాపణలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తారా?**

బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. "స్పీకర్‌ను దుర్భాషలాడిన విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే.. అందుకు క్షమాపణలు చెప్పకుండా.. 'తిట్టారనుకుంటే, అలా భావిస్తే' అనే మాటలేంటి?

తరువాయి 2వ పేజీలో...

ఇది గౌరవ సభ కాదు..
# కౌరవ సభ

### బాధిత ఎమ్మెల్యేలపైనే కేసులా? - మాజీమంత్రి హరీశ్ మండిపాటు



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికి, సునితా లక్ష్మారెడ్డి చీర లాగి యావ త్ మహిళాలోకాన్ని అవమానించారని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ అని విమర్శించారు. రేవంత్‌రెడ్డి కలియుగ దుశ్శాసనుడని, మహాభారతంలో కౌరవులకు పట్టిన గతే, నేడు కాంగ్రెస్ పార్టీకి పడుతుందన్నారు. మహిళా శాసనసభ్యుల మీద జరిగిన దాడిని పోలీసులు పరిశీలిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పడం విడ్డూరంగా ఉందని, తన సొంత అక్కాచెల్లెళ్ల మీద ఇలాంటి దాడి జరిగితే అ లాగే అంటారా? అని ప్రశ్నించారు. జరిగిన సంఘటన పట్ల మహిళా సభ్యులు కన్నీరు పెట్టుకున్నా ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేపట్టకపోవడం విచారకరమన్నారు. సీపీకి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తే న్యాయం చేయాల్సింది పోయి, దాడికి గురైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీ మీదే రివర్స్ కేసులు పెట్టారని, ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా తయారైందని పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఇది కేవలం బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి కాదు, రాష్ట్రంలోని యావత్ మహి ళా లోకంపై

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




స్పీకర్ వ్యవస్థకే
# బెదిరింపులా?

**శాసించడానికి ప్రతిపక్ష నేతలెవరు?**
**హరీశ్‌పై మంత్రి దుద్దిళ్ల ఫైర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ వ్యవస్థను బెదిరించేలా మాజీమంత్రి హరీశ్‌రావు ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు.

తరువాయి 2వ పేజీలో...



# బీఆర్ఎస్ పుట్టుకతోనే దళిత వ్యతిరేక పార్టీ

### ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**స్పీకర్ తల్లిని అవమానించిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలి**

పెద్దపల్లి: సెప్టెంబర్ 08: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచే దళిత వ్యతిరేక వైఖరితో వ్యవహరిస్తోందని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లిని అవమానించేలా ప్రవర్తించిన ఆ పార్టీ ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని శాసనసభలో మంగళవారం జరిగిన చర్చలో ఆయన ప్రసంగిస్తూ, అసెంబ్లీ సమావేశాల మొదటి రోజే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు కేటీఆర్, హరీష్ రావులతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వీధి రౌడీలలా ప్రవర్తించి సభలో హంగామా చేశారని మండిపడ్డారు. ఎంతో సౌమ్యులు, హుందాగా వ్యవహరించే దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లి పట్ల ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డిలు అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని,



తరువాయి 2వ పేజీలో...

ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని
## పెంచాలని తెలంగాణ ప్రయత్నం
– మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8, 2026: తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు శ్రీ ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో సమావేశమయ్యారు. (ఫిలిప్పీన్స్‌లో శ్రీ ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్ నిర్వహిస్తున్న పదవి, భారతదేశంలో నీటిపారుదల, వ్యవసాయం మరియు ఆహార శాఖల బాధ్యతలు నిర్వహించే కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాకు సమానం.) తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతోపాటు తెలంగాణ–ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు నేతలు వివరణాత్మకంగా చర్చించారు. భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# మాట తప్పిన కాంగ్రెస్

### బీసీలకు 42 శాతం ఇస్తానని మాట తప్పిండ్రు

**ప్రజల ఆదరణ చూసి తట్టుకోలేక అణిచివేతకు ప్రభుత్వం పునుకుంది - కౌరవ సభ లెక్క చీరలు పట్టి లాగడం..**

**పోలీసు అధికారులను ఉపయోగించి ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీల గొంతు నొక్కలని చూసింది : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08: కెసిఆర్ సచ్చిపోవాలని ఒక శాసనసభ్యుడు చెప్పడం బాధాకరం. తెలంగాణ తెచ్చినందుకు సవాలా..?? రైతు బంధు ఇచ్చినందుకు సవాలా?? రైతులకు సాగు నీరు ఇచ్చినందుకు సవాలా?? 200 పెన్షన్ 2000 చేసినందుకు సవాలా?? వికలాంగులకు 4000 పెన్షన్ ఇచ్చినందుకు సవాలా?? ఇంటింటికి తాగు నీరు ఇచ్చినందుకు సవాలా?? ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ.. హాస్పిటల్ పెట్టి పేదలకు వైద్యం అందించినందుకు సవాలా...??నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చినందుకు సవాలా??కెసిఆర్ ఎందుకు సవాలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ అన్నారు..చావును నిర్ణయం చేసేది భగవంతుడు మాత్రమే.. ఈ ప్రపంచంలో చావును ఎవరు కోరుకోరు. కానీ కాంగ్రెస్ నాయకులూ పదే పదే కెసిఆర్ చావు కోరుకుంటున్నారు. కెసిఆర్ తెలంగాణ తేవడం కారణంగానే అన్ని పార్టీలు తెలంగాణ శాఖ లు ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షులు అయిండ్రు.కెసిఆర్ చావు కోరుకున్న వారి మాటలు వారి విజ్ఞతకు వదిలేస్తాం. ఇచ్చిన హామీలు అమలు చేయాలని మేము కోరుతున్నాం.. ప్రజల బాగోగులు చూడమని అంటున్నాం..




తరువాయి 2వ పేజీలో...



తృణధాన్యాల సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక
## రూపొందించాలి
– సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : రాష్ట్రంలో కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత విస్తరించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. కూరగాయలు, పండ్లతోటలు, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సాహంపై మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. అల్తాస్ జానయ్య,

తరువాయి 2వ పేజీలో...

# లొల్లిపెడితే భయపడను

మొదటి పేజీ తరువాయి...

స్పీకర్‌ను దుర్భాషలాడిన విషయాన్ని పక్కనపెట్టాలా? దళిత వర్గాలను గౌరవించడానికి సభాపతిగా కూర్చోపెడితే.. దాడి చేస్తారా? అని ఆక్షేపించారు. ఇక సీనియర్ ఎమ్మెల్యేలపై ఏం జరిగిందో పూర్తి స్థాయిలో సమాచారం తీసుకుంటున్నామని, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి విషయాల్లోనూ పోలీసు యంత్రాంగం నుంచి వివరాలు కోరామని తెలిపారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల తప్పులు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ వెంటనే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుడు స్పీకర్‌గా ఉన్నందువల్లే కేసీఆర్ సభకు రావడం లేదన్నారు. "స్పీకర్ తల్లిని తిడితే క్షమాపణలు చెప్పరా? కేటీఆర్ పోలీసుల గల్లా పట్టుకుంటే.. హరీశ్‌రావు మహిళల ముందే షర్ట్ విప్పారు. క్షమాపణలు కచ్చితంగా చెప్పాల్సిందే" అని లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గతంలో ఇదే సభలో ఏం తప్పు చేశారని సంపత్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల సభ్యత్వం రద్దు చేశారని ప్రశ్నించారు.

**ఎమ్మెల్యేలను తోసిందెవరు?: సీతక్క**

ఉద్రిక్త వాతావరణం ఉన్న సమయంలో మహిళా ఎమ్మెల్యేలను ముందుకు తోసిందెవరని మంత్రి సీతక్క ప్రశ్నించారు. మహిళా పోలీసుపై కేటీఆర్ చేయి వేశారని, పోలీసులను తిట్టారని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవ ర్తిస్తే శిక్షించాలన్నారు. అయితే చీరలాగారని, కొట్టారని చెప్పేముందు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. హరీశ్‌రావును కవిత ఏమన్నారని ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారని ప్రశ్నించారు. కాగా, బీఆర్ఎస్ సభ్యులు ఫాంహౌస్ డైరెక్షన్‌లో నిరసనలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్ అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను సుధీర్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి కావాలనే ముందుపెట్టారని అన్నారు. సొంత చెల్లెళ్లను బయటకు వెళ్లగొట్టి వీళ్లతో నాటాకాలాడుతున్నారని మండిపడ్డారు.

**కౌరవ సభగా మారినగౌరవసభ**

గౌరవసభ అయిన అసెంబ్లీ కౌరవసభగా మారిందని హరీశ్‌రావు ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డిపై దాడి చేసి గొంతు నులిమారని, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగారని, అయినా విచారణ జరగలేదని ఆక్షేపించారు. హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు చేస్తే బాధితులపైనే కేసులు పెట్టారని, న్యాయం చేయాలని పోలీసుస్టేషన్‌కు వెళితే తమపైనే కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ తమను కాపాడాలన్నారు. స్పీకర్‌ను తాతా మధు ఏమీ అనకపోయినా.. విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారని అన్నారు. సభ్యుడు క్షమాపణలు చెప్పినా అరెస్ట్ చేశారని, ఒక్క తప్పునకు ఎన్ని కేసులు పెడతారో పెట్టండని సవాల్ చేశారు. కాగా, బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 22ఏపై ఎప్పుడు చర్చిస్తారో చెప్పాలన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు బదులిస్తూ 22ఏపై స్వల్పకాలిక చర్చ చేపట్టాలని ప్రభుత్వపరంగా తామే ముందుకొచ్చామన్నారు. మిత్రులను(బీఆర్ఎస్ ను ) కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు.

# మాట తప్పిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

కానీ మీరు కెసిఆర్ గారి చావు కోరుకుంటున్నారు. ప్రాణాలకు తెగించి పోరాటలు చేసి తెలంగాణ సాధించుకున్నది తెలంగాణ అభివృద్ధి గురించి మాత్రమే.

10 యేండ్లు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసాము. మీ లెక్కన మేము వ్యవహారించలేదు. శాసనసభ్యులు చేసిన వాక్యాలపై ముఖ్యమంత్రి స్పందించాలి.. లేకుంటే ప్రభుత్వం మాట్లాడించింది అనుకుంటాము. ప్రతిపక్ష పార్టీ లు కూడా స్పందించాలి.

=మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూఎన్నికల హామీలు అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు నల్ల టీ షర్ట్స్ తో పోతే...హామీలు..22ఎ..,ఫీజు రియంబర్స్ మెంట్ అడుగుతారని పోలీసు అధికారులతో అడ్డుకున్నారు.

కొత్తగా మీరు ఏమి ఇవ్వరని ప్రజలకు అర్థం అయింది.. కేవలం ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రజలు కోరుతున్నారు.మేనిఫెస్టో లో చెప్పని కార్యక్రమలు కూడా మేము అమలు చేసాము.. కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు.

కెసిఆర్ బయటకు వస్తే మాకు బతుకుదెరువు ఉండదని కెసిఆర్ సావు కోరుకుంటున్నారు. కెసిఆర్ గారు బయటకు ఎప్పుడు రావాలో తెలుసు.. వస్తాడు..అసెంబ్లీ కు కూడా కెసిఆర్ రావొద్దు..

=దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల లెక్కన మేము కోరుకోవడం లేదు..రేవంత్ రెడ్డి రెండేండ్లు ఆయననే పరిపాలన చేయాలి.. ఆయన మీద మేము గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ కోరుకుంటున్నాం.. వెయ్యి రోజుల పరిపాలన ఫెయిల్ అని ప్రజలు తేల్చారు.. ఇంకా కొన్ని రోజులే కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర వడ్డాయి. నారాయణపేట మాజీ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చావు కోరుకోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం

కెసిఆర్ పై వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్ , గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, భూత్ పూర్ మాజీ వైస్ చైర్మన్ బస్వరాజ్ , బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, గిరిధర్ రెడ్డి, జంబులయ్య, కట్ట రవికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ

మొదటి పేజీ తరువాయి...

జరిగిన దాడి అని ఆవేదన వ్య క్తం చేశారు. స్పీకరే మమ్మల్ని కాపాడాలి.. మా రెస్క్యూకి రావాలని విజ్ఞప్తి చేశారు. స్పీక ర్ అంటే మాకు ఎంతో గౌరవం ఉందని, సోమవారం జరిగిన ఘటనలో మా గౌరవ సభ్యుడు తాతా మధు ఆ మాటలను స్పీకర్‌ను ఉద్దేశించి అనలేదని స్పష్టం చేశారని తెలిపారు. ఒకవేళ అలా భావించి ఉంటే ఆ పదాలను ఉపసంహరించుకుంటున్నానని, విచారం వ్యక్తం చేస్తున్నానని లిఖితపూర్వకం గా, మీడియా ముఖంగా క్షమాపణలు కూ డా చెప్పారని పేర్కొన్నారు. స్పీకర్ నొచ్చుకుని ఉంటే పార్టీ తరఫున మేం కూడా విచా రం వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. సభ్యుడు సారీ చెప్పినా, విచారం వ్యక్తంచేసినా.. కక్షపూరితంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని, ఒక తప్పుకు ఎన్ని శిక్షలు వేస్తారో వేయండి, అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ ప్రభుత్వానికి దళిత, గిరిజనుల మీద నిజంగా ప్రేమే ఉంటే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జాతి గర్వపడేలా నిర్మించిన 125 అ డుగుల అంబేద్కర్ విగ్రహానికి తాళాలు ఎం దుకు వేశారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

# స్పీకర్ వ్యవస్థకే బెదిరింపులా?

మొదటి పేజీ తరువాయి...

శాసనసభాపతి స్థానాన్ని ఉద్దేశించి హరీశ్‌రావు బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో హరీశ్‌రావు వ్యాఖ్యలపై శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభను ఏ విధంగా నడపాలనే దానిపై స్పీకర్‌ను నిర్దేశిస్తూ, ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని శాసించడానికి ప్రతిపక్ష నేతలెవరని ప్రశ్నించారు. స్పీకర్‌పై అనుచిత వ్యా ఖ్యలు చేసిన వ్యవహారంలో ఏదో అనుకుంటే లేదా భావిస్తే అన్న చర్చలకు తావులే దని, ఏం జరిగిందనేది వీడియోల్లో అత్యంత స్పష్టంగా రికార్డ్ కనిపిస్తోందని తేల్చిచెప్పారు. మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన సంఘటనలకు ప్రభుత్వం లేదా స్పీకర్ ప్రా ధాన్యత ఇవ్వడం లేదన్న విమర్శలను శ్రీధర్‌బాబు కొట్టిపారేశారు. ఆ ఘటనపై ఇప్పటికే పూర్తి నివేదిక సమర్పించాలని శాసనసభాప తి స్వయంగా ఆదేశాలు జారీచేశారని స్ప ష్టంచేశారు.

మహిళా ఎమ్మెల్యేల అంశాన్ని చూపిస్తూ, అదే సమయంలో స్పీకర్‌ను నేరు గా అవమానించిన అత్యంత తీవ్రమైన పరిణామాన్ని అసలు పట్టించుకోవద్దని ప్రతిపక్ష నేతలు మాట్లాడటం వారి ద్వం ద్వనీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఉన్నతమైన స్పీకర్ వ్యవస్థపై దాడి జరిగిన వ్యవహా రాన్ని పక్కన పెట్టాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చట్టసభ నిబంధనల ప్రకారం స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ పుట్టుకతోనే దళిత వ్యతిరేక పార్టీ

మొదటి పేజీ తరువాయి...

సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన సదరు ఎమ్మెల్సీలు సభకు క్షమాపణలు చెబుతారని భావిస్తే,వారిని కేటీఆర్,హరీష్ రావులు వెనుకేసుకు రావడం బీఆర్ఎస్ దురహంకార వైఖరికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.

స్పీకర్ పట్ల ఆ పార్టీ నేతలు ప్రవర్తించిన తీరు అసెంబ్లీ చరిత్రలోనే ఒక బ్లాక్ డేగా నిలిచిపోతుందన్నారు.అది నుండి కేసీఆర్ దళిత వ్యతిరేకిగా ముద్రపడ్డారని విమర్శించిన విజయ రమణారావు,వర్గీకరణ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి జైలుకు పంపారని,దళిత నేత రాజయ్యను అకారణంగా డిప్యూటీ సీఎం పదవి నుండి తొలగించారని గుర్తుచేశారు.దళితుడిని తొలి సీఎం చేస్తానని,లేదంటే తల నరుక్కుంటానని చెప్పి మోసం చేశారని, ఒక్కో దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామన్న హామీని సైతం నీరుగార్చారన్నారు.

ఒక సమావేశంలో నాటి దళిత మంత్రి కొప్పుల ఈశ్వర్ పక్కన కూర్చుంటే కేసీఆర్ ఆయన చేయి పట్టుకుని అసహ్యంగా పక్కకు నెట్టివేయడం బడుగు,బలహీన వర్గాల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారులకు తగిన పదవులు ఇచ్చిన కేసీఆర్,సీఎస్‌గా పనిచేసి రిటైర్ అయిన దళిత ఐఏఎస్ అధికారి సతీష్ చంద్రకు మాత్రం ఎలాంటి గౌరవం ఇవ్వలేదని విమర్శించారు.

నేరెళ్లలో ఇసుక మాఫియాను అడ్డుకున్న దళితులను థర్డ్ డిగ్రీతో హింసించిన చరిత్ర బీఆర్ఎస్‌దని ఆగ్రహం వ్యక్తం చేస్తూ,అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ తల్లిని అవమానించిన ఎమ్మెల్సీలు తాత మధు,నవీన్ రెడ్డిలపై చట్టపరంగా,సభా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ విజయ రమణారావు డిమాండ్ చేశారు.

# ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తెలంగాణ ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. సంబంధిత ప్రభుత్వ సంస్థలు, గుర్తింపు పొందిన దిగుమతిదారులు, ఎగుమతిదారులు, రైస్ మిల్లర్ల భాగస్వామ్యంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే విధానంపై చర్చించారు. ఫిలిప్పీన్స్‌కు దిగుమతి చేసుకునే బియ్యం అవసరం గణనీయంగా ఉండటం, అంతర్జాతీయంగా బియ్యం సరఫరా చేసే దేశాల సంఖ్యను విస్తరించేందుకు ఆ దేశం ప్రయత్నిస్తుండటం నేపథ్యంలో ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. పోటీ ధరలు, విశ్వసనీయమైన నాణ్యత, నిర్ణీత సమయంలో సరఫరా చేయగల సామర్థ్యంతో తెలంగాణ దీర్ఘకాలిక భాగస్వామిగా నిలవగలదని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బియ్యం రకాలు, ధరలు, నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానాలు, రవాణా, ధ్రువీకరణ ప్రక్రియలు, శానిటరీ మరియు ఫైటోశానిటరీ నిబంధనలపై కూడా ఇరువురు చర్చించారు. ఈ అంశాలను సంబంధిత అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించి, వాణిజ్య అవకాశాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. తెలంగాణ నుంచి మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడంపైనా కార్యదర్శి లారెల్ ఆసక్తి వ్యక్తం చేశారు. దీనిని స్వాగతించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, విత్తనోత్పత్తి, ఆహార శుద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో తెలంగాణకు బలమైన సామర్థ్యం ఉందన్నారు. ఎగుమతికి అనువైన ఉత్పత్తులు, నాణ్యతా ప్రమాణాలు, అనుమతులు, ఇతర నియంత్రణ నిబంధనలను సంబంధిత ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు రంగ ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తామని తెలిపారు.

అంతర్జాతీయ మార్కెట్లలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు అవకాశాలు కల్పించడం వల్ల రైతులు, రైస్ మిల్లర్లు, విత్తన కంపెనీలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని ఇతర వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు. "తెలంగాణ రైతులు, వ్యవసాయ పరిశ్రమలకు స్థిరమైన, లాభదాయకమైన అంతర్జాతీయ మార్కెట్లను సృష్టించడమే మా లక్ష్యం. ఫిలిప్పీన్స్‌కు బియ్యం, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దీర్ఘకాలంపాటు విశ్వసనీయంగా సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక నైపుణ్యం తెలంగాణకు ఉన్నాయి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భారత్--ఫిలిప్పీన్స్ సంబంధాలు, ఆహార భద్రత, వ్యవసాయ సహకారం, తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు ప్రత్యక్ష వాణిజ్యాన్ని పెంచే అవకాశాలపై కూడా ఇరువురు విస్తృతంగా చర్చించారు. భారత్–ఫిలిప్పీన్స్ మధ్య అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో వ్యవసాయం, ఆహార వాణిజ్యం కీలక పాత్ర పోషించగలవని అభిప్రాయపడ్డారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి లారెల్ తమ తమ ప్రాంతాలను సందర్శించాల్సిందిగా పరస్పరం ఆహ్వానించుకున్నారు. 2026 డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ రావాల్సిందిగా కార్యదర్శి లారెల్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం అందించారు. చర్చించిన అంశాలను కొనసాగిస్తూ వ్యవసాయం, బియ్యం మరియు ఆహార ఉత్పత్తుల వాణిజ్యం, విత్తనాభివృద్ధి, అనుబంధ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరువురు నిర్ణయించారు. ఈ ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం, ఫిలిప్పీన్స్ రాయబార కార్యాలయం, సంబంధిత ఫిలిప్పీన్స్ సంస్థలు, ప్రైవేటు రంగ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# తృణధాన్యాల సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి...

పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్, హార్టికల్చర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. దండా రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అధిక ఆదాయం అందించే కూరగాయల సాగును మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కూరగాయలు, పండ్లతోటలు, తృణధాన్యాలు, ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి, సాగు విస్తీర్ణాన్ని పెంచేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ సదుపాయాలను అందించేందుకు నాబార్డ్‌తో పాటు అన్ని సంబంధిత సంస్థలు, ఏజెన్సీల సహాయ సహకారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల సమర్థ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, కూరగాయలు, పండ్లతోటలు మరియు ప్రత్యామ్నాయ పంటల్లో డ్రిప్ ఇరిగేషన్‌ను మరింత విస్తృతంగా ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు వ్యవసాయ, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని ఆయన పేర్కొన్నారు.

# తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు

## ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నాం - మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజాకలం) : స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సస్పెండ్ చేశారు. వర్షాకాల సమావేశాలు మొత్తానికి వారిపై సస్పెన్షన్ విధించింది. తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు సిఫారసు చేస్తూ శాసనసభ పంపిన తీర్మానాన్ని మండలి చైర్మన్ స్వీకరించారు. అనంతరం వారిని సస్పెండ్ చేయాలని కోరుతూ మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన చైర్మన్.. ఈ సెషన్ మొత్తానికి ఇద్ద రు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు, గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ సభ్యులు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి, శంభీపూర్ రాజు, ఇతరులు సభలో సభ్యులకు ఇచ్చిన పుస్తకాలను చించి తనపై విసిరారని, ఆ సమయంలో తాను హుందాగా ప్రవర్తించి వారిపై చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు. కాగా అసెంబ్లీ, మండలిలో ఎలాంటి భాష వాడాలో చర్చించేందుకు ప్రత్యేకంగా సభ పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ నిరసన**

మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షన్‌ను బీఆర్ఎస్ సభ్యులు ఖండించారు. చర్చకు అవకాశం లేకుండా ఏకపక్షంగా, చట్ట విరుద్ధంగా సస్పెండ్ చేశారంటూ మండలి ఆవరణలో బైఠాయించి నిరసన తెలిపారు. తాతా మధు, నవీన్‌కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఆ పార్టీ ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజు తదితరులు డిమాండ్ చేశారు. కాగా, మండలి మీడియా పాయింట్ వద్ద తాతా మధు మాట్లాడుతుండగా మార్షల్స్ అడ్డుకున్నారు. సస్పెన్షన్ వేటు పడిన కారణంగా.. ఈ ప్రాంగణంలో మాట్లాడొద్దని తెలిపారు. తాతా మధును అదుపులోకి తీసుకొని వ్యాన్‌లో తరలించారు.



# కేసీఆర్ చావును కోరుకుంటున్న సీఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబర్ 08: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావును కోరుకుంటున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్.. మీడియా ముఖంగా అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటిపైన దాడి చేయిస్తామన్నారని తెలిపారు. ఎందుకు ఇంత స్థాయికి దిగజారుతున్నారో? చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో దాడి చేస్తామని శంకర్ అన్నారని తెలిపారు. అది శంకర్ అన్న మాట కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నా మాటని వ్యాఖ్యానించారు. వెంటనే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. శాసనసభలో ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నా రంటూ సీఎం రేవంత్‌పై వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ బేషరతుగా సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంపై దాడి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మగోడువైతే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంపై డీజీపీ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫైర్**

అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆకాంక్షించారు. అందుకు సహకరించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని గత సమావేశాల్లో బయటపెట్టామని గుర్తు చేశారు. శిఖండిలా కడియం శ్రీహరిని ముందు పెట్టి రాజకీయాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులుచెరిగారు. మమ్మల్ని సభ లోపలికి రానివ్వకుండా తమపైనే కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఏమీ అనలేదని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చైర్‌ను అవమానించారని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మహిళలను అవమానించే విధంగా మంత్రి సీతక్క మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు మాట్లాడిన దానిపై సోమవారమే క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. స్పీకర్‌ను తాతా మధు ఏమీ అనలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్ర రాహుల్ గాంధీని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తిడితే కేసీఆర్ బహిరంగంగా ఖండించారని ఈ సందర్భంగా వివేకానంద గుర్తు చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా మాట్లాడారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారికి క్షమాపణ చెప్పాలి. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించే విధంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారని వివేకానంద తెలిపారు.

**కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా?: బీఆర్ఎస్ ఎమ్మెల్యే**

అసెంబ్లీ గేటు వద్ద ఏం జరిగిందో విచారణ చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలం మేము వెనుక ఉన్నామని తెలిపారు. పోలీసులు బారికేడ్లు లాగడంతో మహిళా ఎమ్మెల్యేలు కింద పడ్డారని చెప్పారు. మహిళా పోలీసులను దగ్గర పెట్టి ఇబ్బందులు సృష్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీకి వస్తే తమపై దాడులు చేస్తున్నారని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు ఎందుకు లోపలికి పంపలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. సీఎం అసెంబ్లీకి వచ్చి కేసీఆర్‌పైన బూతు పురాణాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఇప్పుడు సీఎంగా కేసీఆర్ ఉన్నారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతగాక పోతే సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ స్పష్టం చేశారు. అంతేకానీ కేసీఆర్ ఎందుకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను ఆమె ప్రశ్నించారు. తమకు ఎమ్మెల్యేలుగా సభలోకి వచ్చే హక్కు ఉందన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? అని కాంగ్రెస్ నేతలను నిలదీశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు పెట్టి అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు.

## స్థంభంపల్లిలో కొనసాగుతున్న "పారిశుధ్య" పనులు..



వెల్గటూర్, సెప్టెంబర్ 8, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామంలో సర్పంచ్ భూపెల్లి రాజయ్య, కారోబార్ నరేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు సిర్ర పోచయ్య, కుశనపెల్లి గంగయ్య, భూపెల్లి పోషయ్య లు గ్రామంలో గల ప్రతి వీధులలో సంచరిస్తూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకోసం వాటికి అవసరమైన గడ్డి మందును పిచికారి చేశారు. గ్రామంలో గల చేద బావులల్లో అవసరమైన మేరకు బ్లీచింగ్ పౌడర్ ను కలిపారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామంలో వీధి దీపాలు చెడిపోయిన ప్రాంతాలలో వాటిని తొలగించి బొల్లం సాయి కొత్త వీధి దీపాలను అమర్చారు. గ్రామంలో గల అన్ని వీధులలో దోమల మందు పిచికారీ మరియు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూపెల్లి రాజయ్య మాట్లాడుతూ గ్రామ పాలకవర్గం మరియు గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 8(ప్రజా కలం): పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 2, 12, 25వ వార్డుల్లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కం లక్ష్మి, సుమయ తబస్సుం, నాయకులు జావిద్, ముఖీమ్, పూదరి సుధాకర్ గౌడ్, విష్ణువర్ధన్, జక్కం బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్, వార్డు అధికారులు, సిబ్బంది, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హౌస్ అరెస్ట్



మెట్‌పల్లి టౌన్ సెప్టెంబర్ 8(ప్రజా కలం): ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంపై దాడికి పాల్పడేందుకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బయలుదేరుతున్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మెట్ పల్లి పోలీసులు ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లకుండా ప్రతిపక్ష గొంతును అణిచివేసే చర్యల్లో భాగంగానే ఈ నిర్బంధం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత నిరసనకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు, నిరసనలు చేపడితే నిర్బంధాలు విధించడం కాంగ్రెస్ పాలనలో సర్వసాధారణమైందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు, గృహనిర్బంధాలు విధించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, దౌర్జన్యాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## కళాబృందం చే ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అవగాహన కార్యక్రమం

ఎండపల్లి, సెప్టెంబర్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గుల్లకోట గ్రామం లో మంగళవారం రోజున ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కళాబృందం చే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అవగాహన కార్యక్రమం మా స్వప్నం–గ్రామీణ సౌభాగ్యం, ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యం లో రైతులకు అవగాహన కార్యక్రమం కళాబృందం చే నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ కేడిసిసి బ్యాంక్ మేనేజర్ శ్రీలత, బ్యాంకు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై రమేష్, ఎండపల్లి పిఏసిఎస్ బ్యాంక్ కార్యదర్శి రవి, బ్యాంకు సిబ్బంది నాగరాజు, సాగర్, వెల్గటూర్ పిఏసిఎస్ బ్యాంకు కార్యదర్శి పూర్ణచందర్, సిబ్బంది అనిల్, కళాబృందం సభ్యులు ఎం రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీలో

## జగిత్యాల జిల్లాకు నలుగురికి చోటు

### – జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు

కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 8(ప్రజా కలం)

కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం లో జరుగుతున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో జగిత్యాల జిల్లాకు చెందిన నలుగురు నాయకులకు రాష్ట్ర నూతన కమిటీలో చోటు లభించింది. ఏశమేని గణేష్, ఎం.డి. ముక్రం, సుతారి రాములు, ఎం. సాయిశ్వరి లకు రాష్ట్ర కౌన్సిల్‌లో సభ్యులుగా అవకాశం పొందారు. జిల్లా నుంచి కార్మికులు, ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలకంగా పనిచేస్తున్న నాయకులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంపై ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కౌన్సిల్‌లో చోటు పొందిన ఏశమేని గణేష్, ఎం.డి. ముక్రం, సుతారి రాములు, ఎం. సాయిశ్వరి, లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్‌లో అవకాశం కల్పించిన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.



కార్మిక వర్గం, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేయడంతో పాటు, కార్మిక హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, కార్మిక సంక్షేమ పథకాల సాధన, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా జిల్లాకు చెందిన నలుగురు నాయకులకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం జగిత్యాల జిల్లా ఏఐటీయూసీకి మరింత ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు.

## చలో హైదరాబాద్‌కు ఉద్యోగులు తరలిరావాలి

### – సెప్టెంబర్ 10న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..జేఏసీ

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8(ప్రజా కలం):

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజేఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీజేఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా జేఏసీ చైర్మన్ అనుగంటి రాజేశం, సెక్రటరీ ఐల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ నర్సింగరాజు, జ్యోతి, సీహెచ్‌ఓలు, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు శ్రీధర్, డీపీఓ రాజేంద్ర, రవీందర్ రాథోడ్, సీనియర్ అసిస్టెం ట్లు కుత్బోద్దీన్, సుజాత, ప్రియదర్శిని, కృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు ప్రభాకర్, మహేందర్, సాగర్, సతీష్‌కుమార్, నరేందర్, రాజేందర్, ఫోచ మల్లు, నాగరాజు, హజార్, శరత్, వంశీకృష్ణ, శ్యామ్‌సుందర్, భాను, లవ్‌కుమార్, వేణుగోపాల్, మహేశ్, రాజకుమార్, శ్రీనివాస్‌తో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



### స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలకు

## నిరసనగా కాంగ్రెస్ ధర్నా

### – బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

ఎండపల్లి, సెప్టెంబర్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని రాజారాంపల్లి గ్రామం లో వివేకానంద విగ్రహం కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అను చిత వ్యాఖ్యలు చేసిన ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడా లని ప్రజాస్వామ్య వ్యవస్థ లో బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బాధ్య తాయుతమైన పదవి లో ఉండి స్పీకర్ పై వారి మాతృమూర్తి పై అసభ్య పదజాలాన్ని వాడడం అంటే అలాంటి వారు బాధ్యతాయుతమైన పదవిలో ఉండడానికి అర్హులు కాదని వెంటనే ఆయనను పదవి నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఒక మాతృమూర్తి పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి భారాస పార్టీ మద్దతు ఇస్తుందని ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తులకు ఆశ్రయం ఇస్తూ వారికి మద్దతు ఇవ్వడం పట్ల భారాస పార్టీ అధినేత కేసీఆర్ బహిరంగంగా యావత్ తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణలు తెలపాలని డిమాండి చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్, సూరారం కోడిపల్లి కొమురమ్మ–శ్రీనివాస్, పడిదం లావణ్య–మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్, వడ్కాపూర్ రవి, చెన్న కుమారస్వామి, మంథని లచ్చయ్య, రవీందర్, రాకేష్, రఘు, దిలీప్, సంతోష్, మహేష్, అఫ్రోజ్, మల్లేష్, అశోక్, రాజయ్య, రవి, యువజన నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి ,సంక్షేమంలో ముందుకు దూసుకుపోతుంది: బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్...



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 8,( ప్రజా కలం) ప్రతినిధి...

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు బండి ప్రభాకర్, చిలుమల శంకర్, ఆదర్శ్ వర్ధన్, జమ్మికుంట విజయ్, సత్యవతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ ఇష్టానుసారంగా విహరిస్తుందన్నారు.. వెంటనే తాత మధుని కౌన్సిల్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు దూసుకు వెళ్తుందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పేదలకు ఉచిత కరెంట్, వంటి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ, అభివృద్ధి పదంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి లో నెలకొని ఉన్న సమస్యలు, వాటి పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలను తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు..

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

### ఖండించిన బీఎస్పీ నాయకులు



రుద్రంగి, సెప్టెంబర్ 08,(ప్రజాకలం ప్రతినిధి)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, తాతా మధు వంటనే క్షమాపణ చెప్పాలంటు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళితుల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నదని, తెలంగాణ ఉద్యమంలో దళితుడే ముఖ్యమంత్రని, అధికారంలోకి వేస్తే దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతాం అని చెప్పి అధికారం లోకి వచ్చాక మోసం చేసిన చరిత్ర తెలంగాణ దళిత సమాజం మరువలేదని అన్నారు. నేరేళ్ల దళితులను థర్డ్ డిగ్రీతో చిత్రహింసలకు పెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. దళిత బంధు పేరుతో నమ్మించి మోసం చేసిన విషయాన్ని దళిత సమాజం మర్చిపోలేదని తెలిపారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పైన బీఆర్ఎస్ ఎంఎల్సీ తాత మధు వ్యాఖ్యలకు బీఆర్ఎస్ పార్టీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, సీనియర్ నాయకులు కట్కూరి శంకర్, మండల సలహాదారు కదాసు అనిల్, ఉపాధ్యక్షుడు ఏనుగందుల సతీష్, ప్రధాన కార్యదర్శి లింగాల రవీందర్, దేశవేని గంగాధర్, కట్కూరి హనోక్ తదితరులు పాల్గొన్నారు.

### వెల్గటూర్ లో తాత మధుసూదన్

## దిష్టి బొమ్మ దగ్ధం



వెల్గటూర్, సెప్టెంబర్ 8, ప్రజాకలం, ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ "తాత మధుసూదన్" చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వెల్గటూర్ లో అంబేద్కర్ కూడలి వద్ద రాష్ట్ర రహదారి పై మంగళవారం తాత మధుసూదన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ప్రదమైన స్పీకర్ హోదాలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అవమాన కరమైన మాటలు మాట్లాడట ం సరైనది కాదని అన్నారు. ఆయన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అతడిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో రాజకీయ వేడి

మంచిర్యాల జిల్లా//ప్రజా కలం జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్ 8చెన్నూర్‌లో రాజకీయ వేడి మరింత రాజుకుంది.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. చెన్నూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కేటీఆర్ తెలంగాణ ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు వంటి పథకాల ప్రయోజనాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే పరిమితం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇక మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై సైతం కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. తన రాజకీయ అవసరాల కోసం యువతను ఉపయోగించుకున్నారే తప్ప.. ఒక్కరికైనా ఉద్యోగం ఇప్పించారా అంటూ ప్రశ్నించారు. చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని విమర్శించే స్థాయి బాల్క సుమన్‌కు లేదని ఎద్దేవా చేశారు. టామ్‌కామ్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత మంత్రి వివేక్ వెంకటస్వామికే దక్కుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్, జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నరసింహులు, కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ

మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాకలం) మండలం జగ్గసాగర్‌లోని ప్రాథమిక పాఠశాలతో పాటు ఒడ్డెర కాలనీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మహేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్ల సాయిగౌడ్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం
బుధవారం, సెప్టెంబర్ 9, 2026

# బాలికలకు భద్రత ఎక్కడ?

బాల్యం అంటే భయం కాదు.. భరోసా. పాఠశాల అంటే ప్రమాదం కాదు.. భవిష్యత్తుకు బాట. కానీ దేశంలో బాలికలపై వరుసగా వెలుగుచూస్తున్న లైంగిక దాడులు, అపహరణలు, హత్యలు ఈ ప్రాథమిక నమ్మకాలనే ప్రశ్నిస్తున్నాయి. ప్రతి ఘటన తర్వాత ఆగ్రహం వ్యక్తం చేయడం, నిందితుల అరెస్టును ప్రకటించడం, కఠిన శిక్షలు విధిస్తామని చెప్పడం జరుగుతున్నా.. బాలికలకు నిజమైన భద్రత ఎప్పుడు అన్న ప్రశ్న మాత్రం మిగిలిపోతోంది. తాజా ఎన్సీఆర్బీ 2024 గణాంకాలు పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. దేశంలో పిల్లలపై నేరాలకు సంబంధించి 1,87,702 కేసులు నమోదయ్యాయి. 2023లో ఈ సంఖ్య 1,77,335. అంటే ఒక్క ఏడాదిలో దాదాపు 5.9 శాతం పెరుగుదల. పిల్లలపై నేరాల రేటు కూడా లక్ష మంది పిల్లలకు 39.9 నుంచి 42.3కు పెరిగింది. అపహరణ, కిడ్నాప్ కేసులు 75,108తో మొత్తం కేసుల్లో సుమారు 40 శాతం కాగా, పోక్సో చట్టం కింద 69,191 కేసులు నమోదయ్యాయి. వీటిలో 70,132 మంది బాల బాధితులు ఉన్నారు. ఇవి కేవలం సంఖ్యలు కావు. ప్రతి సంఖ్య వెనుక ఒక బాల్యం, ఒక కుటుంబం, ఒక భయం ఉంది. 2024లో దేశంలో నమోదైన అత్యాచార కేసులు 29,536 కాగా, పిల్లలపై లైంగిక నేరాలకు సంబంధించిన పోక్సో కేసులు దాదాపు 70 వేలకు చేరడం పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో చెబుతోంది. ఇటీవలి ఘటనలు ఈ గణాంకాలకు మరింత విషాదకరమైన రూపాన్ని చూపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని బరుయిపూర్‌లో 11 ఏళ్ల బాలికను పుట్టినరోజు వేడుకకు వెళ్తుండగా అపహరించి, అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన జూలైలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. అదే కాలంలో రాజస్థాన్‌లో 12 ఏళ్ల బాలికను అపహరించి, మత్తుమందు ఇచ్చి, పలు ప్రాంతాల్లో పలువురు వ్యక్తులు అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు; ఆమెను రక్షించి, ఈ కేసులో 22 మందిని అరెస్టు చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఘజియాబాద్‌లో ఏడేళ్ల బాలిక అత్యాచారానికి గురై హత్యకు గురైన ఘటన కూడా తీవ్ర ఆందోళన కలిగించింది. ఇవి మాత్రమే కాదు. చెన్నైలో మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల కేసులో దర్యాప్తు మూసివేయాలన్న పోలీసుల ప్రయత్నాన్ని ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించిన అనంతరం వ్యాపారవేత్తతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేయడం, బాలలపై నేరాల దర్యాప్తులో జాప్యం, న్యాయపరమైన పర్యవేక్షణ ఎంత అవసరమో గుర్తుచేసింది. డిజిటల్ ప్రపంచం మరో ప్రమాదాన్ని తెచ్చింది. 2024లో పిల్లలకు సంబంధించిన సైబర్ నేరాలుగా నమోదైన 1,238 కేసుల్లో 1,099 కేసులు పిల్లలకు సంబంధించిన లైంగిక అసభ్యకర కంటెంట్ ప్రచురణ లేదా ప్రసారంతో ముడిపడి ఉన్నాయి. అంటే దాదాపు పది కేసుల్లో తొమ్మిది. కృత్రిమ మేధ, నకిలీ చిత్రాలు, ఆన్‌లైన్ పరిచయాల విస్తరణ నేపథ్యంలో ఈ ముప్పు మరింత పెరిగే అవకాశం ఉంది. చట్టాలు లేవని కాదు. పోక్సో చట్టం ఉంది. వేగవంతమైన ప్రత్యేక న్యాయస్థానాలున్నాయి. 2026 ఏప్రిల్ నాటికి దేశవ్యాప్తంగా 775 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు, వాటిలో 398 ప్రత్యేక ఈ-పోక్సో కోర్టులు 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. అయినా న్యాయం వేగంగా అందేలా, బాధితురాలికి మానసిక-న్యాయ సహాయం అందేలా వ్యవస్థను ఇంకా బలోపేతం చేయాల్సి ఉంది. ముఖ్యంగా నిందితుడు పరాయి వ్యక్తేనని భావించే అపోహను తొలగించాలి. బాలికకు పరిచయమైన వ్యక్తుల నుంచే ప్రమాదం ఎదురయ్యే సందర్భాలు అనేకం. అందుకే కుటుంబంలో నమ్మక వాతావరణం, పాఠశాలల్లో రక్షణ విధానాలు, ఉపాధ్యాయులు--రవాణా సిబ్బందిపై కఠిన నేపథ్య పరిశీలన, ప్రతి పాఠశాలలో ఫిర్యాదు వ్యవస్థ తప్పనిసరి కావాలి. పిల్లలకు మంచి స్పర్శ-చెడు స్పర్శతో పాటు ఆన్‌లైన్ భద్రతపై కూడా వయసుకు తగిన అవగాహన కల్పించాలి. పోలీసు దర్యాప్తు వేగంగా, శాస్త్రీయంగా సాగాలి. సాక్ష్యాల సేకరణలో లోపాలు, బాధితురాలిని పదేపదే విచారించే పద్ధతులు, కేసుల విచారణలో అనవసర జాప్యం తగ్గాలి. అదే సమయంలో కేసు నమోదైన ప్రతి వ్యక్తిని దోషిగా చిత్రీకరించకుండా, న్యాయ ప్రక్రియను గౌరవిస్తూ, నేరం రుజువైనప్పుడు మాత్రం చట్టం అత్యంత కఠినంగా అమలు కావాలి. బాలికను రక్షించడం ఒక ప్రభుత్వ పథకం కాదు.. అది సమాజపు నాగరికతకు కొలమానం. బాలిక పాఠశాలకు వెళ్లేటప్పుడు, ఆటకు బయటకు వెళ్లేటప్పుడు, ఇంటర్నెట్ ఉపయోగించేటప్పుడు భయపడాల్సిన పరిస్థితి ఉంటే మన అభివృద్ధి అసంపూర్ణమే. బాలికకు భద్రత కల్పించే దేశమే నిజమైన ప్రగతిశీల దేశం.

**(హెచ్. ప్రతాప్)**

# స్పీకర్ ను కించపరచడం సిగ్గుచేటు



మల్లాపూర్ సెప్టెంబర్ 08 ( ప్రజా కలం ప్రతినిధి) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అసెంబ్లీ వద్ద నిరసన కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నిరసన కార్యక్రమానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు బ్లాక్ టీషర్టులపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాసుకోవడంతో పోలీసులు అభ్యంతరం తెలిపారని పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసులతో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం బాధాకరమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగ విలువలను పట్టించుకోని వారు.. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బహుజన వర్గాలను చిన్నచూపు చూడటం మానుకోవాలని హితవు పలికారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్, గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే వారి ఎమ్మెల్సీ పదవులపై కూడా చర్యలు తీసుకుని బహుజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు సోమ రెడ్డి, బద్దం నర్సా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లు తెలు నరేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నల శ్రీనివాస్, కోటగిరి ఆనంద్, కొత్త పెల్లి నవీన్, ఉప సర్పంచ్ నాగార్జున, నత్తి రాము, రోండ్ల రాజారెడ్డి, కిరణ్ , జమాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కలం ఎఫెక్ట్.. బోర్లు అండర్‌గ్రౌండ్





ప్రజా కలం
RNI NO.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily
08 Sep 2026 - Page 3

## రోడ్డుపైనే బోర్లు.. ఇదేం ఘనకార్యం!

### - అధికారుల తీరుతో గ్రామం లో విమర్శలు

మల్లాపూర్, సెప్టెంబర్ 07 (ప్రజా కలం ప్రతినిధి)
సీసీ రోడ్డు వేయించింది ప్రజలు నడవడానికి, వాహనాలు తిరగడానికి అనుకుంటే పొరపాటే.! ముత్యంపేటలో మాత్రం ఏకంగా సీసీ రోడ్ల కు మధ్యలోనే బోర్లు వేయించి కొత్త తరహా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఒకటి కాదు ఏకంగా రెండు బోర్లు సీసీ రోడ్డు నడిమధ్యలోనే ఏర్పాటు చేయడం ఇప్పుడు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బోర్లు ఏర్పాటు చేయడానికి గ్రామంలో స్థలం కొరవడిందా? లేక రోడ్డే అందరికీ అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశంగా కనిపించిందా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మించిన తర్వాత బోర్లు వేయడం, వాటిని భవిష్యత్తులో అండర్‌గ్రౌండ్ చేస్తామని చెప్పి ప్రస్తుతం రోడ్డుపైనే వదిలేయడం ప్రజలకు ఇబ్బందులు కొనితెచ్చినట్లుగా మారింది. సీసీ రోడ్డు నడిమధ్యలో బోర్లు ఉండటంతో వాహనదారులు అటూ ఇటూ తప్పించుకుని వెళ్లాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో బోర్లు కనిపించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, ముందుచూపు లేకుండా రోడ్డు వేసిన తర్వాత మళ్లీ అదే రోడ్డుపై బోర్లు వేయించడం ఏమిటని గ్రామస్తులు మండిపడుతున్నారు. బోర్లను అండర్‌గ్రౌండ్ చేస్తామని చెప్పి రోడ్డుపై వదిలేయడం ఏ తరహా ప్రణాళికో అర్థం కావడం లేదని అంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి రోడ్డుకు మధ్యలో ఉన్న బోర్లను సురక్షితంగా అండర్‌గ్రౌండ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మల్లాపూర్ సెప్టెంబర్ 08 ( ప్రజా కలం ప్రతినిధి )
మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలోని సీసీ రోడ్డుకు నడిమధ్యలో బోర్లు ఉండటంతో వాహనదారులు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ప్రజా కలం'దిన పత్రిక లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. రోడ్డు మధ్యలో ఉన్న బోర్ల కారణంగా గత కొంతకాలంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న విషయాన్ని కథనం ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బోర్లను తొలగించి, రాకపోకలకు ఆటంకం కలగకుండా వాటిని అండర్‌గ్రౌండ్ బోర్లుగా మార్చారు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'ప్రజా కలం'కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# లోక్ అదాలత్‌కు న్యాయవాదులు సహకరించాలి

## - ఇరు పార్టీలకు కౌన్సెలింగ్‌తో రాజీ అవకాశాలు పెరుగుతాయి

## - సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్

మెట్‌పల్లి టౌన్ సెప్టెంబర్ 8(ప్రజా కలం): ఈ నెల 12న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు సహకరించాలని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ కోరారు. మంగళవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరు పార్టీలకు చెందిన న్యాయవాదులు కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా కేసుల్లో ఉన్న పక్షాల మనసు మార్చి, రాజీకి వచ్చే అవకాశాలను పెంచవచ్చని జడ్జి అజయ్ కుమార్ అన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడంలో న్యాయవాదుల పాత్ర, సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్య రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్




చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్‌తో పాటు న్యాయవాదులు మెడి చెల్మల సుమలత, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, ఏలేటి నరేందర్ రెడ్డి, గంద్ర ప్రవీణ్ రావు, బద్దం లక్ష్మారెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, తోగిటి రాజశేఖర్, బక్కూరి రమేశ్, తునికి వేణుగోపాల్, రాంపల్లి జగన్, జేడి సుధాకర్, పసునూరి శ్రీనివాస్, గజ భీంకర్ వెంకటేశ్, తులా రాజేందర్, అలాల శంకర్, గోపి, అశోక్, సంజయ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాల నమోదు పారదర్శకంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష -ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన కలెక్టర్



పెద్దపల్లి, సెప్టెంబర్ 08:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలోని యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మంగళవారం సమగ్రత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ ఆన్‌లైన్ కార్యక్రమాలు, సేవల వివరాలు, గర్భిణీల నమోదు, టీకాల వివరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలును వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు సేకరించే ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదులో వేగంతో పాటు ఖచ్చితత్వానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ సంక్షేమం, ప్రజారోగ్య కార్యక్రమాలు తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదయ్యే డేటా ఆధారంగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించే అవకాశం ఉన్నందున ప్రతి వివరాన్ని బాధ్యతగా నమోదు చేయాలని తెలిపారు. ఏఎన్ఎంలకు అందించిన ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు, ఆరోగ్య కార్యక్రమాల అమలు, పర్యవేక్షణలో మరింత పారదర్శకత, ఖచ్చితత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వై.పవిత్ర, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యూపీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం



ఎండపల్లి, సెప్టెంబర్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలో రైతు గుర్తింపు కార్డు ( ఫార్మర్ ఐడి ) నమోదు కార్యక్రమాన్ని ఎండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కామల్ల మహేష్ ఆధ్వర్యం లో నిర్వహించారు. రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్య మని వ్యవసాయ శాఖ అధికారి కే మహేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ రైతు సంక్షేమ పథకాల అమలు తో పాటు పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రయోజ నాలు పొందేందుకు అలాగే ఎరువులను ఆన్‌లైన్ లో బుక్ చేసుకోవడానికి రైతు గుర్తింపు కార్డు అవసరమని తెలిపారు. ఇప్పటివరకు రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోని రైతులు తమకు సమీపం లోని రైతువేదికను సందర్శించి సంబంధిత ఏఈఓ లను సంప్రదించి రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవా లని మండల వ్యవసాయ అధికారి సూచించారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ రైతు గుర్తింపు కార్డు నమోదును పూర్తి చేసుకోవాలని వ్యవ సాయ శాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్, ఏఈఓ లు బలిజపల్లి సందీప్, సుత్రపు లావణ్య, కళ్యాడపు మౌనిక, పాల్గొని రైతులకు రైతు గుర్తింపు కార్డు నమోదు యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

# ఘనంగా ఫిజియోథెరపీ డే వేడుకలు

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8(ప్రజా కలం)
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫిజియోథెరపీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాతను ఫిజియోథెరపీ వైద్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జగిత్యాలలోని శివ గాయత్రి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనంతో పాటు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఫిజియోథెరపీ సేవల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, వృద్ధులు మరియు అవసరమైన వారికి ఆరోగ్య పరిరక్షణలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు వొళ్లాల అశోక్ కుమార్, ఇందూరి అనిల్ కుమార్, ఎండీ యాకూబ్, సతీశ్, అజరుద్దీన్, హరీశ్, ప్రశాంత్, మల్లేశ్, అజీమ్, పి. అనిల్, సురేశ్ వేదాంత్, రాకేష్‌తో పాటు మహిళా ఫిజియోథెరపీ వైద్యులు శిరీశ, లక్ష్మి, రమ్య, స్వప్న, మైమున తబస్సుమ్, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.



# మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్, సెప్టెంబర్ 8 (ప్రజా కలం ప్రతినిధి):
మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుబ్బగట్టు ప్రాంతంలో ఓ వ్యక్తి మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. మల్లాపూర్‌కు చెందిన బైరవేణి శ్రీనివాస్ (40)కు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో సుమారు పది రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అప్పటి నుంచి శ్రీనివాస్ ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసై మనోవేదనకు గురైనట్లు పేర్కొన్నారు. సోమవారం తన కుమారుడు విగ్నేష్‌కు తాను చనిపోతున్నట్లు సందేశం పంపిన అనంతరం దుబ్బగట్టు ప్రాంతానికి వెళ్ళి చెట్టు కు ఉరి వేసుకొని అత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తమ్ముడు బైరవేణి కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

# మల్లన్న వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు




మల్లాపూర్ సెప్టెంబర్ 08 ( ప్రజా కలం ప్రతినిధి) ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్, రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రెడ్డి సంఘం నాయకులు మంగళవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చట్టంపై గౌరవంతో పోలీసులను ఆశ్రయించామని వారు తెలిపారు. రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిపి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, దామెర రాజశేఖర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, జీవన్ రెడ్డి, బద్దం రాంచందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గొర్రెపల్లిలో ఫార్మ్ పాండ్ నిర్మాణం ప్రారంభం..

మల్లాపూర్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం ప్రతినిధి)మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో మంగళవారం ఫార్మ్ పాండ్ నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీకాంత్, సర్పంచ్ వెంకటరెడ్డి ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతు కందుల శేఖర్ పొలంలో ఫార్మ్ పాండ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఫార్మ్ పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని, తద్వారా చుట్టుపక్కల ఉన్న బోరుబావుల్లో భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని అధికారులు తెలిపారు. నీటి సంరక్షణతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వసంత్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన

### – బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మహిళా పోలీసులపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 08 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రజా ప్రభుత్వంపై చేసిన విమర్శలు, పోలీసులపై దౌర్జన్యానికి నిరసనగా, అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబట్టి, రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. మహిళా పోలీసులను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని, వెంటనే బీఆర్ఎస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### –ఎనిమిది మంది అరెస్ట్, రూ. 3090 నగదు, 4 సెల్ ఫోన్ లు స్వాధీనం



ధర్మారం, సెప్టెంబర్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలం లోని మేడారం గ్రామా శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన పక్కా సమాచారంతో ధర్మారం ఎస్సై ఎంబడి శ్రీకాంత్ ఆధ్వర్యం లో పోలీసులు దాడి చేసి 8 మందిని అరెస్టు చేశారు. ఈ దాడి లో మండలంలోని మేడారం గ్రామ పోచమ్మ బోరు వెనుకాల పేకాట ఆడుతున్న మేడారం గ్రామానికి చెందిన ఎల్తూరి పవన్, చీకట్ల కుమార్, కడారి అరుణ్, బొంకూరి మొండయ్య, మేడారం అజయ్, బొద్దు మహేందర్, ఎల్తూరి నివాస్, బొంకూరి మహేందర్ అను వారిని అదుపులోకి తీసుకున్నా న్నారు. వారి వద్ద నుండి రూపాయలు 3,090/- నగదు, నాలుగు సెల్ ఫోన్ లు, స్వాధీనం చేసుకోవడం జరిగిందని. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎంబడి శ్రీకాంత్ తెలిపారు.

## సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేడుకలు




(వరంగల్/ పర్వతగిరి)సెప్టెంబర్ 08, ప్రజాకలం ప్రతినిధి. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా స్థానిక పీఎం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల పర్వతగిరి విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అక్షరాస్యత యొక్క గొప్పతనాన్ని తెలియజేసే విధంగా పాఠశాల నుండి పర్వతగిరి బస్టాండ్ వరకి విద్యార్థులు ర్యాలీని నిర్వహించడం జరిగిందని పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జేఎల్ జోత్స్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం జరిగింది.

# కామ్రేడ్ లింగోజీ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

### గడ్డంపల్లి గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు లింగోజీ రావుకు ఘన నివాళులు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 08 ప్రజాకలం(ప్రతినిధి):

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కామ్రేడ్ లింగోజీ రావు 13వ వర్ధంతి సందర్భంగా తెలకపల్లి మండలం గడ్డంపల్లి గ్రామంలో ఘనంగా వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి సీపీఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు సీనియర్ నాయకులు గోపాస్ లక్ష్మణ్, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కామ్రేడ్ లింగోజీ రావు చేసిన సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, కూలీల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కామ్రేడ్ లింగోజీ రావు జీవితాంతం పీడిత ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, సీపీఎం శాఖ కార్యదర్శులు జగదీష్, తిరుపతయ్య, సీపీఎం సీనియర్ నాయకులు బుచ్చన్న, మల్లయ్య, నిరంజన్, లింగోజీ రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామ్రేడ్ లింగోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఉపాధ్యాయుల కృషితో జిల్లా స్థాయిలో గుర్తింపు

### - ఎంఈఓ ప్రభాకర్



వెల్గటూర్, సెప్టెంబర్ 8, ప్రజాకలం, ప్రతినిధి : ఉపాధ్యాయులందరి కృషితో వెల్గటూర్ మండలానికి జిల్లా స్థాయిలో గుర్తింపు లభించిందని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. మంగళవారం వెల్గటూర్ మండల కేంద్రంలో గల విద్యావనరుల కార్యాలయంలో మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 25 మందితో పాటుగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైన స్థంభంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగ్గిళ్ల రవీందర్ కు శాలువాలు కప్పి, మెమొంటోలను అందజేసి ఘనంగా సన్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటప్రసాద్, వెల్గటూర్ సర్పంచ్ బండమీది కవిత, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కూస లక్ష్మణ్, కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, సిఆర్పిలు వైద్య వెంకటేష్, కవిత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజారాణి , కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**వెల్గటూర్ మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు వీరే :**వెల్గటూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు వి.సతీష్ (మ్యాస్ – ఎస్.ఎ ),

ముత్తునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.వెంకటేశ్వర్ రెడ్డి (ఇంగ్లేష్ –ఎస్.ఎ ),

చెగ్యాం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బి వెంకటేశం ( ఇంగ్లీష్–ఎస్.ఎ), పైడిపల్లి జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు వి. నాగయ్య (ఇంగ్లీష్- ఎస్.ఎ), కప్పారావుపేట యంపి యూపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందారపు రాధిక (మ్యాస్ –ఎస్.ఎ), కిషన్ రావుపేట ఎంపీ యుపిఎస్ పాఠశాల నుంచి నర్మల గంగయ్య (తెలుగు –ఎస్.ఎ ), స్థంభంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నుంచి ఎ.విజయ గీత ( తెలుగు –ఎస్.ఎ), జగదేవ్ పేట ఎంపీ యుపిఎస్ పాఠశాల నుంచి రంగ రాధాకిషన్ ( బయో సైన్స్ – ఎస్.ఎ ), శాఖాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల నుంచి రంగ శ్రీనివాస్ ( ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ), చెగ్యాం ఎంపీపీ ఎస్ పాఠశాల నుంచి ఎల్. అరుణ ( ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు ), వెల్గటూర్ అంబేద్కర్ నగర్ ఎంపీపీఎస్ నుంచి సిహెచ్. వనజ ( ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు), వెల్గటూర్ ఎంపీపీఎస్ పాఠశాల నుంచి బందెల అనిల్ కుమార్ ( ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ), స్థంభంపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు బి.రాజేశ్వరి (ఎస్జిటి ), రాజక్కపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు జి.రోజా ( ఎస్జిటి ), మొక్కట్ రావు పేట ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.దేవేంద్ర ( ఎస్జిటి ), ముత్తునూరు ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు కే అపర్ణ (ఎస్జీటీ ), పైడిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు పి సతీష్ కుమార్ (ఎస్జిటి), కుమ్మరి పల్లె ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్. లచ్చయ్య ( ఎస్జిటి ), రాంనూర్ ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు వి రమేష్ (ఎస్జిటి ), ముత్తునూర్ ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్. ప్రవళిక (ఎస్జిటి ), కిషన్ రావుపేట ఎంపీ యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు సిహెచ్ వనిత (ఎస్జిటి ), జగదేవ్ పేట ఎంపీ యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బి. చంద్రశేఖర్ ( ఎస్జిటి ), వెల్గటూర్ ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు జి. రమ్యశ్రీ (ఎస్జిటి ), కుమ్మరిపల్లి టీజీ ఎంఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు జి కృష్ణ ప్రసాద్ ( పిజిటి ), కుమ్మరిపల్లి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయురాలు నసీం సుల్తానా (సిఆర్టి ) లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

# కొడుకులు పోషించడం లేదని వృద్ధురాలి ఫిర్యాదు

### త్వరగా సమస్య పరిష్కరించాలి – డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశం – జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాకలం)

తనను కొడుకులు పోషించడం లేదని, తనకు న్యాయం చేయాలని మెట్ పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన వృద్ధురాలు చౌటపల్లి సత్తెమ్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సమాచారం అందుకున్న డిప్యూటీ ముఖ్యమంత్రి సమస్యను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను ఆదేశించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సత్తెమ్మ సమస్యను సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. రాబోయే శనివారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి హియరింగ్ నిర్వహించి, వృద్ధురాలి సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చౌటపల్లి సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు మల్లేశ్, ఉశాలు, ఒక కుమార్తె ఉన్నారని, అందరికీ వివాహాలు కాగా కుమారులిద్దరూ వేర్వేరుగా నివసిస్తున్నారని తెలిపారు.



సుమారు మూడేళ్ల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి సత్తెమ్మ ఒంటరిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. భర్త జీవించి ఉన్న సమయంలో ఇద్దరు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చారని, సత్తెమ్మ పేరిట 2.15 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. భర్త మరణా నంతరం తన పేరిట ఉన్న భూమిని కుమారులిద్దరూ సమానంగా పంచుకున్నారని, ఆ సమయంలో రూ.2 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారని సత్తెమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే అనంతరం హామీ మేరకు పోషణ అందకపోవడంతో తన జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. వృద్ధురాలి ఫిర్యాదును సానుకూలంగా పరిశీలించి, సీనియర్ సిటిజన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమొద్దు

### బీజేపీవైఎం నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ – కలెక్టరేట్ ఎదుట బీజేపీవైఎం ఆందోళన




పెద్దపల్లి:సెప్టెంబర్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం తగదని,పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, చావు డప్పు కొట్టి ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టరేట్ ముందు నిరసన తెలపి,జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తున్నారని,అయితే నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఉన్నత విద్యపై ప్రభావం పడకముందే బకాయిలను చెల్లించాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం యువ మోర్చా నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేసిన ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను,నాయకులను అడ్డుకుంటామని,ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్,పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్,సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు,పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్,ఒల్లే తిరుపతి,ఈర్ల శంకర్,కావేటి రాజగోపాల్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉప్పు కిరణ్,మహంత కృష్ణ, ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్,బోలవేన సురేందర్, గాదాసి సతీష్,బొడ్డుపల్లి కుమార్,సబ్బు మల్లయ్య,పడాల శ్రీనివాస్ గౌడ్,వీరేశం గౌడ్,గడ్డం అనిల్,సుంకనపల్లి ఆంజనేయులు, ఇంజపురి సోనీ తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా దెబ్బేట చంద్రకళ



పెద్దపల్లి,సెప్టెంబర్ 08(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ,పేద, బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధనలోనూ నిరంతరం ముందుండి పోరాడిన ప్రముఖ ఉద్యమ కళాకారిణి,దళిత రత్న.అవార్డు గ్రహీత పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన దెబ్బేట చంద్రకళ ను దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం,దళిత,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రకళ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జాంబవ,అరుంధతి వంటి మహనీయుల ఆలోచనా విధానాన్ని,ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ,క్షేత్రస్థాయిలో దళిత మహిళల హక్కుల పరిరక్షణకు,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి,నిరంతరం తనకు సహకరిస్తున్న సహచరులకు,మద్దతుదారులకు చంద్రకళ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం,మహిళల సమస్యల పరిష్కారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడుతానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.దెబ్బేట చంద్రకళ నియామకం పట్ల పలువురు దళిత,బహుజన సంఘాల నాయకులు, ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రకళ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారి సోమిడి నిషిర

### - కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



పెద్దపల్లి:సెప్టెంబర్ 08:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

చిన్న వయసులోనే అద్భుతమైన జ్ఞాపకశక్తితో, అనర్గళమైన ప్రతిభను కనబరిచి పెద్దపల్లి పట్టణానికి చెందిన చిన్నారి సోమిడి నిషిర తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ప్రతిష్టాత్మక అవార్డును అందుకుంది.పిన్న వయసులోనే సంస్కృత శ్లోకాలను అత్యంత స్పష్టంగా పఠించడంతో పాటు తెలుగు,ఇంగ్లీష్ రైమ్స్ మానవ శరీర భాగాలు మరియు వివిధ విజ్ఞానదాయకమైన అంశాలను ఎంతో చక్కగా చెప్పి అందరినీ అశ్చర్యపరిచినందుకు గాను ఈ అరుదైన గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి చిన్నారి నిషిర ప్రతిభను అభినందిస్తూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును,ప్రశంసా పత్రాన్ని స్వయంగా అందజేశారు.చిన్నారిలోని ఈ విశేష నైపుణ్యాన్ని కొనియాడిన కలెక్టర్, భవిష్యత్తులో నిషిర మరిన్ని అత్యున్నత రికార్డులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తమ కుమార్తె సాధించిన ఈ విజయంపై తల్లిదండ్రులు సోమిడి షాలిని–నటరాజ్ ఆనందం వ్యక్తం చేయగా,నాన్నమ్మమహేశ్వరి,తాతయ్య–అమ్మమ్మ అక్కపాక తిరుపతి– మమత లతో పాటు బంధుమిత్రులు,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారి నిషిరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగర్‌కర్నూల్‌లో ఫిజియోథెరపీ అవగాహన ర్యాలీ

### ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ




నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 8 (ప్రజాకలం): ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు.నాగర్‌కర్నూల్ పాత కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఫిజియోథెరపీ ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్రపై నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పారామెడికల్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం ఫిజియోథెరపీ రంగంలో సేవలందిస్తున్న పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి.ఎన్. సుమంత్, కార్యదర్శి డాక్టర్ ఎన్. సృజన, కోశాధికారి డాక్టర్ అంజలి, డాక్టర్ శైలజతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన 'డిస్కవరీ డ్రీమ్స్' విద్యార్థులకు ఘన సన్మానం

తానూర్, సెప్టెంబర్ 8(ప్రజా కలం): జిల్లా స్థాయి యోగా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 'డిస్కవరీ డ్రీమ్స్' పాఠశాల విద్యార్థులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు,తానూర్ సర్పంచ్ సుగంధ మాధవరావు పటేల్, కోలూర్ సర్పంచ్ బి.మాధవరావు, జవులా (కె) సర్పంచ్ ఇరేష్, సింగన్‌గావ్ సర్పంచ్ మరియు స్థానిక ఎస్సై జుబేర్ ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు,ఈ సందర్భంగా ఎస్సై జుబేర్ మాట్లాడుతూ క్రీడలు, యోగా విద్యార్థుల్లో ఏకాగ్రతను, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు,జిల్లా స్థాయిలో సత్తా చాటినట్లే, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## – అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి,సెప్టెంబర్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,మిల్లులకు మ్యాపింగ్,రవాణా, హమాలీలు,గోదాముల లభ్యత,తూకం యంత్రాలు,తేమ శాతం కొలిచే యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు,నాణ్యత ధ్రువీకరణ,బోనస్,చెల్లింపులు,ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు మాట్లాడుతూ ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి వాహనం కదలికలను క్రమం తప్పకుండా ట్రాక్ చేయాలని,ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రవాణా అవసరాల కోసం మాత్రమే ఆ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు.వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ధాన్యం రవాణా చేసే వాహనాల్లో అధిక లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని,నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సీజన్‌లో హమాలీల సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ప్రతి రైస్ మిల్లుకు అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ధాన్యం దిగుమతి,లోడింగ్,అన్‌లోడింగ్ తదితర ప్రక్రియలకు అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మాయిశ్చర్ మీటర్లు, ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లోని తూకం యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో మెట్రాలజీ శాఖ అధికారులు ముందుగానే తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తూకం,తేమ శాతం పరిశీలన,కొనుగోలు నమోదు,బోనస్,చెల్లింపులు తదితర అంశాలపై వారికి అవసరమైన శిక్షణను ముందుగానే అందించాలని ఆదేశించారు.ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల సన్న రకాల ధాన్యానికి బోనస్ అందనున్నందున,అర్హత కలిగిన ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని ఆదేశించారు.నాణ్యత ధ్రువీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రతిపాదించాలని సూచించారు.ప్రతిపాదించిన ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించి,కొనుగోలు కేంద్రాల వారీగా మిల్లులకు అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కేటాయింపులకు సంబంధించి మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగించనున్నామని, కొనుగోలు కేంద్రాల నుంచి అప్‌లోడ్ చేసే ఫొటోలు, వివరాలను సాంకేతికత ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు.పాత ఫొటోలను అప్‌లోడ్ చేసి ప్రస్తుత పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తాజా ఫొటోలు,వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు, ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు.రైతులకు చెల్లింపులు ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత సీజన్‌లో చెల్లింపులకు సంబంధించి కొన్ని సమస్యలు ఎదురైనందున,ఈ సీజన్‌లో అవి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఈ సీజన్ ధాన్యం నిల్వకు కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం స్థలాన్ని ముందుగానే గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ నియంత్రణలో ఉన్న గోదాముల స్థలాన్ని కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు కేటాయించకూడదని స్పష్టం చేశారు.ధాన్యం నిల్వకు అవసరమైన గోదాం సామర్థ్యాన్ని ముందుగానే గుర్తించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచి పనిచేయాల్సి ఉన్నందున కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,మిల్లులకు మ్యాపింగ్,హమాలీల నియామకం,రవాణా వాహనాల ఏర్పాటు,జీపీఎస్ ట్రాకింగ్,గోదాముల గుర్తింపు,అవసరమైన పరికరాల ఏర్పాటు,సిబ్బందికి శిక్షణ తదితర అన్ని ఏర్పాట్లను అక్టోబర్ 1కు ముందే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను ముందుగానే పూర్తి చేసి,అక్టోబర్ 1నుంచి జిల్లాలోని అన్ని ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాల్లో సజావుగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణతో పనిచేయాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు ఆదేశించారు.అక్టోబర్ 1న ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించనున్నారని తెలిపారు.అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ ,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల,రవాణా కాంట్రాక్టర్లు,సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,సెప్టెంబర్ 08:,(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.25 కోట్లతో చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనుల టెండర్లను త్వరగా పూర్తి చేసి నాలుగు నెలల్లో పనులు ముగించాలని సూచించారు.మంథని ఆలయాల అభివృద్ధికి మంజూరైన రూ.20 కోట్ల నిధులతో చేపట్టే పనులను శంకుస్థాపనతో సంబంధం లేకుండా వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని స్పష్టం చేశారు.పుష్కరాల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ,స్థానిక రైతులతో స్నేహపూర్వకంగా చర్చించి పార్కింగ్ కోసం భూమిని తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని,వారికి ఒక సీజన్ కౌలు చెల్లించాలని తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు,పారిశుధ్యం,విద్యుత్, కేశఖండనం,అన్నదాన సదుపాయాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఘాట్ల నిర్మాణం పూర్తయ్యాక జనవరి లేదా ఫిబ్రవరి నుంచి సుందరీకరణ పనులు ప్రారంభించాలని,డీ-సిల్టింగ్ చేపట్టి గోదావరిలో నీటి లభ్యత ఉండేలా చూడాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### తాతా మధును బర్తరఫ్ చేయాలి - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



నిర్మల్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి కేసీఆర్, తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు,సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమాంద్ ఆలీ మాట్లాడుతూ,ఉన్నతమైన శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచితంగా మాట్లాడటం రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమే.తక్షణమే కేసీఆర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలనీ, దిగజారుడు వ్యాఖ్యలు చేసిన తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని, బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వన్యప్రాణి నేరాల నియంత్రణకు అటవీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

## చట్ట అమలు కేసుల నమోదు ఆధారాల సేకరణపై నిపుణుల అవగాహన



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 08 ప్రజాకలం(ప్రతినిధి): వన్యప్రాణి నేరాల నియంత్రణ, వన్యప్రాణి సంరక్షణ చట్టాల సమర్థవంతమైన అమలు లక్ష్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో అటవీ శాఖ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సి డబ్ల్యు ఎస్,హితికాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అచ్చంపేటలోని చౌసింఘా హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.వన్యప్రాణి నేరాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, కేసుల నమోదు విధానం, దర్యాప్తు ప్రక్రియలపై నిపుణులు సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే చట్టపరమైన లోపాలను గుర్తించి వాటిని అధిగమించే విధానాలపై ప్రత్యేకంగా వివరించారు. వన్యప్రాణి నేరాలకు సంబంధించిన కేసుల్లో పకడ్బందీగా పత్రాలను తయారు చేయడం, ఆధారాలను సేకరించడం, కేసు రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌కు అవసరమైన విధానాలను అధికారులు వివరించారు.కేసులను చట్టపరంగా పకడ్బందీగా నమోదు చేసి, అవసరమైన ఆధారాలను సమగ్రంగా సమర్పించినప్పుడే నేరస్థులకు శిక్ష పడే అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ చంద్రశేఖర్, న్యాయవాది తిరుపతి పాల్గొని చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. బయాలజిస్టులు త్రివేణి, రవికాంత్ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే వివిధ అంశాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. హితికాస్ సంస్థ కోఆర్డినేటర్ బాపురెడ్డి కూడా పాల్గొని వన్యప్రాణి నేరాల నియంత్రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

# బాలల హక్కుల పై అవగాహన పెంపొందించుకోవాలి

## - డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి నిహారిక

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో నాగనూల్ గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి శ్రీమతి నిహారిక హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాలల హక్కుల గురించి వివరిస్తూ బాలబాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరై విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని



ఫోన్‌కు వచ్చే సందేశాలు వీడియోలు వంటి వాటిని ఆలోచించకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయడం లేదా వాటికి స్పందించడం చేయరాదని తెలిపారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఎటువంటి వ్యసనాలకు బానిసలు కాకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు పోక్సో చట్టం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. బాలికలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే షీ టీమ్‌కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్‌ఫ్రీ నంబర్కు ఫోన్ చేసి న్యాయ సేవలను పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో నవీన్ హాడేకర్ పీఎల్‌వీ చిలుక లక్ష్మణ్ అడ్వకేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు

## పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారంమహబూబ్‌నగర్‌లోని మోడ్రన్ స్కూల్‌లో




నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ తొలగించిన చెత్తను స్వయంగా ఎత్తి పరిశుద్య పనుల్లో చురుగ్గా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించడంతో పాటు పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించారు.పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైనవాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని మధుసూదన్ నాయక్ అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచాలని ఆయన సూచించారు. స్వయంగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.

# ఎస్ఐఆర్ భూముల రీ సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి

## అర్హులందరికీ ఓటు హక్కు..రైతుల సమక్షంలో భూ హద్దులు –జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి:సెప్టెంబర్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని పాలకుర్తి,అంతర్గాం మండలాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్,భూముల రీ సర్వే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు,రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.మంగళవారం పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను,గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను,నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.అనంతరం అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి నోటీసుల జారీ,విచారణ ప్రక్రియ,ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.నో మ్యాపింగ్ ఓటర్లు,అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు.నోటీసుల అందజేత,విచారణ, ఆధారాల నమోదు తదితర ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.అనంతరం గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య,విద్యాబోధన,విద్యార్థుల అభ్యసన స్థాయిపై వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా పరిజ్ఞానంతో పాటు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయానికి సంబంధించిన రికార్డులు,ఫైళ్లు,ఇతర సామగ్రి తరలింపు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయంలోని అన్ని రికార్డులను మరో రెండు రోజుల్లోగా నూతన కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు.నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం నుంచి పూర్తిస్థాయి పరిపాలనా కార్యకలాపాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.తదుపరి అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు.రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రీ సర్వే ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ప్రక్రియను అత్యంత పారదర్శకంగా,ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు.రీ సర్వే చేపట్టే ముందు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని,రైతుల సమక్షంలోనే భూముల సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి భూమి హద్దులను,కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు.రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున భూముల హద్దులు, కోఆర్డినేట్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్,రీ సర్వే ప్రక్రియలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిర్ణీత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏడి సర్వేయర్ సోమేశ్వర్, పాలకుర్తి తహసిల్దార్ సునీత,అంతర్గాం తహసిల్దార్ ప్రసాద్,సర్వే సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవ చేసేందు కే ఇశ్రాయేలు ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు..

## నిరుపేద మహిళకు వీల్ చైర్ పంపిణీ చేసిన ఇశ్రాయేలు..

తల్లాడ సెప్టెంబర్ 8 ప్రజా కలం న్యూస్

సమాజంలో నిరుపేదలకు సేవ చేసేందుకే ఇశ్రాయేలు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఇశ్రాయేలు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ ఖమ్మంపాటి ఇజ్రాయిల్ తెలిపారు. మంగళవారం తల్లాడకు చెందిన నిరుపేద వృద్ధురాలు కొంగల ముత్తమ్మకు ఆ సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సేవా సంస్థ ద్వారా నిరుపేదలను గుర్తించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాలకు దాతల సహకారంతో ఆదుకుంటున్నట్లు



తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టి పేద వర్గాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

## నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు – మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది




జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాకలం):

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అశోక్ కుమార్తో కలిసి నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద బ్యారికేడ్లు, క్రేన్లు, లైటింగ్, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు, 108 వాహనం, పాము కాటు నివారణ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. క్రేన్లకు అదనపు డ్రైవర్లు, మెకానిక్లను అందుబాటులో ఉంచడంతో పాటు నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోకుండా లైన్మెన్ ద్వారా కనెక్షన్లు పొందాలని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

**మద్యం విక్రయాలపై నిఘా**

నిమజ్జనం సందర్భంగా మద్యం విక్రయాలను నియంత్రించడంతో పాటు గణేష్ మండపాల సమీపంలోని బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**ముందుగానే రూట్ మ్యాప్ సిద్ధం**

విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన రూట్ మ్యాప్ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, కేబుళ్లను ముందుగానే సరిచేయాలని తెలిపారు. ప్రతి వినాయక మండపం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని, వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు. ప్రతి మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల ఫోన్ నంబర్లతో కూడిన పోస్టర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**సెప్టెంబర్ 23, 24న ప్రధాన నిమజ్జనాలు**

ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ప్రధానంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించాలని ఆదేశించారు. ఊరేగింపు, చివరి పూజా కార్యక్రమాలను సూర్యాస్తమయానికి ముందే ప్రారంభించేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. నిమజ్జన రూట్ మ్యాప్ను మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఖరారు చేయాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద తాగునీరు, అవసరమైన డ్రైవర్లు, మెకానిక్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ్ గౌడ్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఆర్డీవోలు, డీఎస్పీలు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పీస్ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు కాదు..

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

## – మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలి

## – సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య డిమాండ్



నాగర్కర్నూల్, సెప్టెంబర్ 09 (ప్రజాకలం):

నాగర్కర్నూల్ జిల్లాలో ఆశా వర్కర్లపై అక్రమ అరెస్టులకు పాల్పడకుండా, వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం చర్చలు జరపకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతూ కార్మికులను, కార్మిక నాయకులను పోలీస్ స్టేషన్లకు తరలించి భయభ్రాంతులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా కార్మిక సంఘాల నాయకులతో సమస్యలపై సక్రమంగా చర్చలు జరిపిన సందర్భాలు కనిపించడం లేదని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నిస్తున్న కార్మికులు, నాయకులపై అక్రమ అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల సమస్యల విషయంలో ఎలాంటి తేడా కనిపించడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం కోల్పోయిన తర్వాత మరో మాటమాట్లాడుతూ పాలకులకు ప్రజా పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో శిరీష పద్మ జ్యోతి శ్రీదేవిలను పోలీస్ లు అరెస్ట్ చేశారు

# రుణ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందేలా చర్యలు – జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను వంద శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బ్యాంకర్లను ఆదేశించారు. అర్హులైన రైతులు, విద్యార్థులు, యువత, మహిళా స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు రుణాలు సకాలంలో అందేలా బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో 2026–27 వార్షిక రుణ ప్రణాళిక, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు, ప్రాధాన్యతా రంగాలకు ఆర్థిక సహాయం, సామాజిక భద్రతా పథకాల అమలుపై కలెక్టర్ సమీక్షించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని బ్యాంకులకు రూ. 7,952.87 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా ఇప్పటివరకు రూ. 2,331.18 కోట్లు (29.31 శాతం) సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన రూ. 6,661.73 కోట్ల లక్ష్యానికి గాను రూ. 1,847.71 కోట్లు (27.74 శాతం) సాధించారని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యా రుణాల మంజూరు తక్కువగా ఉందని పేర్కొన్న కలెక్టర్, అర్హులైన విద్యార్థులకు అధిక సంఖ్యలో రుణాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో బ్యాంకు ఖాతాలు లేని ప్రతి ఒక్కరికీ సెప్టెంబర్లోగా ఖాతాలు తెరవాలని సూచించారు. విద్యార్థుల స్కాలర్షిప్లు, కాస్మోటిక్ ఛార్జీల జమ కోసం లక్ష్యంగా పెట్టుకున్న 3,500 ఖాతాల్లో ఇప్పటికే 1,022 కొత్త ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ఎస్హెచ్జీ బ్యాంక్ లింకేజీ తదితర పథకాల అమలును కలెక్టర్ సమీక్షించారు. రుణ లక్ష్యాల సాధనకు జిల్లా పరిశ్రమల శాఖ బ్యాంకర్లతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఎస్హెచ్జీ బ్యాంక్ లింకేజీ, పీఎం స్వనిధి రుణాల్లో ఎన్పీఏలను తగ్గించేందుకు మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించాలని ఎల్డీఎంను సూచించారు. మొండి బకాయిల వసూళ్లకు సీబీఆర్ఎం బృందాల సేవలను వినియోగించుకోవాలని, అన్ని బ్యాంకులను సమన్వయం చేస్తూ మెరుగైన పనితీరు సాధించాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఎస్హెచ్జీ బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను పూర్తి చేయడంతోపాటు డిజిటల్ ఎంసీపీ సమస్యలను పరిష్కరించాలని పీడీ డీఆర్డీఏకు సూచించారు. విజయ డెయిరీతో టైఅప్ ద్వారా రైతులకు పాడి పశువుల కొనుగోలుకు రుణాలు అందించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని జిల్లా పశువైద్యాధికారిని ఆదేశించారు. డెయిరీ యూనిట్లకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. రైస్ మిల్లుల ఫైనాన్స్కు అవసరమైన ఎన్ఓసీలు, బ్యాంకు గ్యారెంటీల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత శాఖలు బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పీఎంఎస్బీవై, పీఎంజేజేబీవై వంటి సామాజిక భద్రతా పథకాల కింద మరణించిన లబ్ధిదారుల కుటుంబాలకు అందిన క్లెయిమ్లను విజయగాథలుగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎల్నినో ప్రభావం జిల్లాలోని క్రెడిట్ పోర్ట్ఫోలియోపై ఎలా ఉండొచ్చో అంచనా వేసి నివేదిక అందించాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డీఎం బి. రామ్గోపాల్, ఆర్బీఐ ఏజీఎం, ఎల్బీఓ ఎస్. రాములు, పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మి, ఆర్ఎం నవీన్ పురం, సీఎం క్రెడిట్ ఆర్బీఓ ఆదిలాబాద్ పియూష్, వివిధ బ్యాంకుల అధికారులు, నాబార్డ్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదల పట్టాల భూమిపై వరుస నిర్మాణాలు..

# అసలు లబ్ధిదారుల పరిస్థితి ఏమిటి?

- ఇళ్ల స్థలాల కోసం పట్టాలు.. అదే భూమిలో క్రీడా ప్రాంగణం, మహిళా సమైక్య భవనం?
- తదుపరి సబ్స్టేషన్ ప్రతిపాదనపై లబ్ధిదారుల్లో ఆందోళన - 270 మందికి పైగా నిరు పేదల భూమి భవిష్యత్తుపై నీలినీడలు
- నారాయణ నీకిది ఇది న్యాయమా? - అధికారులే స్పష్టత ఇవ్వాలంటున్న బాధితులు







సెప్టెంబర్ 8, వర్ధన్నపేట:
(ప్రజాకలం ప్రత్యేక కథనం)

పేదల సొంతింటి కల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమి.. ఇప్పుడు వరుస ప్రభుత్వ నిర్మాణాలకు వేదికగా మారుతోందా? ఒకవైపు పేదలకు ఇళ్ల స్థలాలుగా పట్టాలు మంజూరు చేసినట్లు లబ్ధిదారులు చెబుతుండగా.. మరోవైపు అదే స్థలంలో క్రీడా ప్రాంగణంతో పాటు మహిళా సమైక్యకు సంబంధించిన భవనం నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు భవిష్యత్తులో అదే ప్రాంతంలో 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం లబ్ధిదారుల్లో మరింత ఆందోళనకు కారణమవుతోంది. వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలపై ఇప్పుడు పేదల హక్కులు, ప్రభుత్వ భూముల వినియోగం, వివిధ శాఖల ప్రణాళికల మధ్య సమన్వయం వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పట్టాలు పేదలకు.. భూమి వినియోగం ఇతర అవసరాలకా??**

లబ్ధిదారుల కథనం ప్రకారం.. 2023లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం చెన్నారం గ్రామంలోని సర్వే నంబర్లు 179, 178, 173లో ఇల్లు లేని 200 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, ఇతర అణగారిన వర్గాలకు చెందిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతుల మీదుగా, రెవెన్యూ అధికారుల సమక్షంలో పట్టాల పంపిణీ జరిగినట్లు వారు చెబుతున్నారు. అయితే పట్టాలు చేతికి వచ్చినా.. ఇప్పటివరకు స్థలాలపై పూర్తి స్థాయి భౌతిక స్వాధీనం, ఇళ్ల నిర్మాణానికి అనుకూల పరిస్థితులు కల్పించలేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇప్పుడు ఆ భూమిలో క్రీడా ప్రాంగణం, మహిళా సమైక్య భవనం వంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తుండటంతో.. తమకు కేటాయించిన భూమి పరిస్థితి ఏమిటనే ప్రశ్న లబ్ధిదారుల్లో ఉత్పన్నమవుతోంది.

**ఒక్క భూమి.. ఎన్నో అవసరాలు.. మరి పేదల హక్కుల మాటేమిటి?**

క్రీడా ప్రాంగణం అవసరమే.. మహిళా సమైక్య భవనం అవసరమే.. గ్రామానికి విద్యుత్ సబ్స్టేషన్ కూడా అవసరమే. కానీ ఈ అవసరాలన్నింటికీ పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించిన భూమినే ఉపయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఒకవేళ సంబంధిత భూమి ప్రభుత్వ రికార్డుల్లో పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిగా ఉంటే.. ఇతర నిర్మాణాలకు స్థలం ఎంపిక చేసే ముందు లబ్ధిదారుల హక్కులు, పట్టాల చెల్లుబాటు, భూమి వినియోగంపై స్పష్టత తీసుకున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పట్టాలు ఒకరి పేరుతో.. నిర్మాణాలు మరో అవసరం కోసం.. చివరకు సబ్స్టేషన్ కూడా అదే ప్రాంతంలో వస్తే లబ్ధిదారుల పరిస్థితి ఏమిటి? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**సబ్స్టేషన్ పేరుతో మరో మలుపా??**

ఇప్పటికే క్రీడా ప్రాంగణం, మహిళా సమైక్య భవనం నిర్మాణం జరుగుతున్నట్లు సమాచారం ఉండగా.. తదుపరి దశలో 33/11 కేవీ సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సబ్స్టేషన్ నిర్మాణం గ్రామానికి అవసరమైతే.. అందుకు తగిన ప్రభుత్వ స్థలం ఎంపిక చేయడం సాధ్యమేనా? పేదలకు పట్టాలు ఇచ్చిన భూమినే ఎందుకు పరిగణనలోకి తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే సబ్స్టేషన్ కోసం అధికారికంగా భూమి ఎంపిక జరిగిందా? ప్రతిపాదన ఏ దశలో ఉంది? ఎలాంటి అనుమతులు ఉన్నాయి? వంటి అంశాలపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

**సర్పంచ్ తీరుపై లబ్ధిదారుల ఆరోపణలు??**

ఈ వ్యవహారంలో గ్రామ సర్పంచ్ పాత్రపై కూడా కొందరు లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. తమకు కేటాయించిన స్థలాల విషయంలో తమ ప్రయోజనాల కంటే ఇతర అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సబ్స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన వ్యవహారంలో వ్యక్తిగత ప్రయోజనాలున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇవి లబ్ధిదారులు చేస్తున్న ఆరోపణలు మాత్రమే. వాటిపై సంబంధిత సర్పంచ్ వివరణ ఇవ్వాల్సి ఉండటంతో పాటు, అధికారుల విచారణలోనే వాస్తవాలు తేలాల్సి ఉంది.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా..దక్కని హామీ**

తమ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లినట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. అయినప్పటికీ తమకు స్థలాలపై స్పష్టమైన భరోసా, పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యపై అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో స్పందించి.. పట్టాలు పొందిన ప్రతి లబ్ధిదారుడి హక్కును స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.

**అధికారుల విచారణలో తేలాల్సిన కీలక ప్రశ్నలు**

ఈ వ్యవహారంపై రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి.

- 2023లో మంజూరు చేసిన పట్టాల భూమి ప్రస్తుత రికార్డుల్లో ఏ విధంగా ఉంది?
- 200 మందికి పైగా లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల హద్దులు, విస్తీర్ణం ఎంత?
- క్రీడా ప్రాంగణం నిర్మాణానికి అదే భూమిని ఎందుకు ఎంపిక చేశారు?
- మహిళా సమైక్య భవనానికి స్థలం కేటాయింపు ఎలా జరిగింది?
- సబ్స్టేషన్ కోసం అధికారికంగా ప్రతిపాదన ఉందా?
- ఉంటే దానికి భూమి ఎంపిక ప్రక్రియ ఎలా జరిగింది?
- ఇప్పటికే పట్టాలు పొందిన లబ్ధిదారుల అనుమతి లేదా అభిప్రాయం తీసుకున్నారా?
- ఇతర ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూములు పరిశీలించారా?
- లబ్ధిదారుల స్థలాలను ఇతర అవసరాలకు వినియోగిస్తే వారికి ప్రత్యామ్నాయ స్థలం ఎక్కడ?

ఈ ప్రశ్నలకు అధికారిక సమాధానాలు వస్తేనే వివాదానికి తెరపడే అవకాశం ఉంది.

**పేదల పట్టాలు కాగితాలకే పరిమితమా**

పేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు మంజూరు చేయడం ఒకవైపు.. అదే భూమిపై వరుసగా ఇతర ప్రభుత్వ అవసరాల కోసం నిర్మాణాలు చేపట్టడం మరోవైపు జరిగితే.. పట్టాలు పొందిన పేదల భవిష్యత్తు ఏమిటన్నది ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. గ్రామాభివృద్ధికి క్రీడా ప్రాంగణాలు, మహిళా సంఘాల భవనాలు, విద్యుత్ సబ్స్టేషన్లు అవసరమే. కానీ అభివృద్ధి పేరుతో ఇప్పటికే హక్కులు కల్పించిన పేదల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడటం కూడా ప్రభుత్వ బాధ్యతే. అందువల్ల రాజకీయ ఆరోపణలకు అతీతంగా.. సంబంధిత శాఖలు సంయుక్తంగా భూమి రికార్డులు పరిశీలించి, వాస్తవ పరిస్థితులను బహిర్గతం చేయాలి. పేదలకు కేటాయించిన స్థలాలపై వారి హక్కులు కాపాడుతూ, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. లేకపోతే.. "పట్టాలు పేదల పేరుతో.. భూమి మాత్రం ఇతర అవసరాలకు?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్న చెన్నారం గ్రామంలో మరింత బలంగా వినిపించే అవకాశం ఉంది.



# ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

## – హైదరాబాద్ ధర్నాకు తరలివస్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం




నిర్మల్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లా నుంచి హైదరాబాద్ ధర్నాకు తరలివస్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించిందిలి. అక్రమంగా అరెస్ట్ ఖండిస్తూ,నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన ఆశా వర్కర్లను సీఐటీయూ జిల్లా బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ, ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ముందస్తుగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ పోలీసులు ధర్నాకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18,000 ఇస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని అమలు చేయాలని అడగడానికి హైదరాబాద్ వస్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.సుజాత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో సాధించింది అక్రమ అరెస్టులు చేయడమేనా? అని విమర్శించింది.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ. 18,000 అమలు చేయడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆశా వర్కర్లపై జరుగుతున్న అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుగుణ, నాయకులు మంజుల, సంగీత, లక్ష్మి, సరస్వతి, పద్మ రాజమణిలి తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీలో అవమానం.. గద్వాలలో గర్జన!

**- రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: బాసు హనుమంతు నాయుడు**




గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా కలం:
తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయడం మానుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును, నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి 10న మహాధర్నా

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు**

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 8, ప్రజాకలం తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని



ఎల్.బి. స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా వేతన సవరణ సంఘం అమలు, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాల విడుదల, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెన్షన్ సమస్యల పరిష్కారం తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ మహాధర్నా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర సలహా మండలి సభ్యులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని జోగ రాంబాబు కోరారు.

## స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు

**ఖండించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీను**

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 8,(ప్రజాకలం) తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను



తీవ్రంగా ఖండిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి నులకతాటి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని, అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండవచ్చని, అయితే రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నులకతాటి శ్రీను డిమాండ్ చేశారు

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ నర్సింగరావు**

గద్వాల, సెప్టెంబర్ 8, ప్రజా కలం: గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా



అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నదీ అగ్రహారం, బీచుపల్లి వద్ద గణేష్ నిమజ్జన ప్రాంతాలను అదనపు కలెక్టర్ నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్, రహదారులు, బారికేడింగ్, పార్కింగ్, భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నదీ తీర ప్రాంతాల్లో భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించి, నిమజ్జనానికి ముందే అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08:
ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్వాడ మండలం నాయినోనిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ఫారాల్లో నమోదైన వివరాల్లో తప్పులను ఎలా సరిచేస్తున్నారు, ఇప్పటివరకు ఎంతమంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు, ఇంకా ఎన్ని నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసుల్లో సవరణలు పూర్తయ్యాయి తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఇంటిపేరు, ఓటరు పేరు, ఫొటో తదితర వివరాల్లో తేడాలు ఉన్నట్లయితే వాటిని నిబంధనల ప్రకారం సరిచేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫొటోల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేయడంతో పాటు, పేరు లేదా ఇంటిపేరులో మార్పులు అవసరమైతే సంబంధిత ఆధారాలను పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు.



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసుల వివరాలను తెలుసుకున్నారు. నోటీసులు జారీ చేసిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణ (హియరింగ్) నిర్వహిస్తున్నారా, ప్రతిరోజూ ఎంతమంది విచారణకు హాజరవుతున్నారు, వారి స్పందన ఎలా ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విచారణకు ఓటర్లు హాజరవుతున్న తీరు, ప్రజల స్పందనపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విచారణ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరవుతున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ తహసీల్దార్ కిష్ట్యా నాయక్, ఆర్.డి.ఓ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం,

# వసతులు సక్రమంగా అందించాలి



**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08:
హన్వాడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కె.జి.బి.వి)లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, వసతులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 7వ, 10వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదా, ఉపాధ్యాయులు పాఠాలను సక్రమంగా బోధిస్తున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట శాలను పరిశీలించిన కలెక్టర్, కిచెన్ లో పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం నీటిని అందించాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలోని మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు, తాగునీటి సౌకర్యం తదితర వసతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కె.జి.బి.వి లో నాబార్డు నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కూడా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రాధాన్యత, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు హెచ్.పి.వి వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థినులందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె.జి.బి.వి ప్రత్యేక అధికారి (ఎస్.ఓ) అన్నపూర్ణ, వైద్య అధికారి ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతోనే సమాజ ప్రగతి

**ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాలి - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08:
అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా అక్షరాస్యత అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పరిషత్ మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ మల్లికార్జున్ ఎంటర్‌ప్రైజెస్ మీదుగా కొనసాగి అంబేద్కర్ చౌరస్తా వద్ద ముగిసింది. ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్స్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యత కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా వ్యక్తి సాధికారతకు, కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి పునాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను అందిపుచ్చుకొని తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని సూచించారు. అక్షరం ప్రతి ఒక్కరి హక్కు - విద్య ప్రతి కుటుంబానికి బలం. నిరక్షరాస్యతను నిర్మూలించి, ప్రతి వ్యక్తిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దడం మనందరి సామాజిక బాధ్యత" అని కలెక్టర్ పేర్కొన్నారు. అక్షరాస్యత పెరిగితే ప్రజల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలు పెరిగి సమాజం మరింత




అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో అక్షరాస్యత ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం, నిరక్షరాస్యులను విద్య వైపు ప్రోత్సహించడం, "ప్రతి ఒక్కరూ చదవాలి - ప్రతి ఒక్కరూ ఎదగాలి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వయోజన విద్యా శాఖ, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో చీ×ూౌ--ఖూౌూ కార్యక్రమం కింద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఈ.ఓ విజయ కుమారి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, వయోజన విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల యూనిఫాంల పంపిణీ



**- కే. భగవంతు, గ్రామ సర్పంచ్**

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా కలం:
కుర్తిరావల్ చెరువు గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కే. భగవంతు చేతుల మీదుగా పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవమ్మ ధర్మన్న, గ్రామ పెద్ద కే. వెంకటరెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహబూబ్ అలీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 08:
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారుమంగళవారం హన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి) ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, ల్యాబొరేటరీలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు తదితర అంశాలను పరిశీలించారు. ముందుగా ఆసుపత్రికి ప్రతిరోజూ వస్తున్న ఔట్ పేషెంట్ల (ఓపీ) సంఖ్యపై వివరాలను అక్కడున్న వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రిలోని మందుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్, హైపర్‌టెన్షన్, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు అందుతున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల మందులు తగినంతగా అందుబాటులో ఉన్నాయా, ఏవైనా కొరత ఉందా అని ఆరా తీశారు. దీని పై స్పందిస్తూ ఆసుపత్రిలో మందుల నిల్వలు సరిపడా ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. తదుపరి ఆసుపత్రిలోని ల్యాబొరేటరీని పరిశీలించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షలు, రోజువారీగా ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, వాటికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్య అధికారి ప్రగతి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పురుగు ఉధృతి పెరగకముందే

# నివారణ చర్యలు చేపట్టాలి

**- వ్యవసాయ అధికారి రామడుగు వాణి**




పాలేరు సెప్టెంబర్ 08 (ప్రజా కలం న్యూస్):కూసుమంచి మండల పరిధిలోని జీళ్లచెరువు గ్రామంలో కపాస్ కిసాన్ పథకంలో భాగంగా సాగు చేస్తున్న పత్తి పంటను మంగళవారం వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. పత్తి పంటలో పచ్చదోమ, తామర పురుగులు, పేనుబంక పురుగులు, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉనికిని పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పత్తి పంటను క్రమం తప్పకుండా పరిశీలించాలని, పురుగుల ఉధృతి పెరగకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించడంతో పాటు పొలాల్లో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.
పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితిని దాటినప్పుడు మాత్రమే సిఫారసు చేసిన పురుగుమందులను వినియోగించాలని సూచించారు. పచ్చదోమ, తామర పురుగుల నివారణకు అసిటామిప్రిడ్ 20 ఞా ఏ 0.2 గ్రాములు/లీటరు నీటికి లేదా థయామెథోక్సం 25 ఔ+ ఏ 0.2 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తెల్లదోమ నివారణకు ప్రొఫెనోఫోస్ 50 జుజ ఏ 2.0 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పురుగుమందులను అనవసరంగా లేదా అధిక మోతాదులో వినియోగించరాదని, ఒకే చర్యా విధానం కలిగిన మందులను పదేపదే ఉపయోగించకుండా అవసరాన్ని బట్టి వేర్వేరు చర్యా విధానాల మందులను మార్చి మార్చి వినియోగించాలని తెలిపారు. పిచికారీ సమయంలో మందు ఆకుల కింది భాగానికి కూడా పూర్తిగా చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల, సెప్టెంబర్ 8, ప్రజా కలం: మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సహకారంతో స్త్రీ నిధి ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు రూ.3 లక్షల రుణం మంజూరు కాగా, వారు ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేశారు. మంగళవారం ఐడీఓసీ ప్రాంగణంలో కలెక్టర్ ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా రుణాలను అందిస్తోందన్నారు. ముఖ్యంగా గట్టు మండలం వంటి రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగించుకోవడం ద్వారా స్వయం ఉపాధి పొందడంతో పాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆటోల మైలేజీ, నిర్వహణ, సర్వీసింగ్ సదుపాయాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఆర్డీఓ ముషాహిదా బేగంతో కలిసి కాసేపు ఆటోలో ప్రయాణించి వాహనాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సలోమి, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ సందీప్, ఏపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 8, ప్రజా కలం: ప్రజలందరూ మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద సంబంధిత అధికారులతో కలిసి గోడపత్రికలను, మట్టి వినాయక విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. తద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే ప్రకృతిని కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పర్యావరణ శాస్త్రవేత్త విద్యుల్లత, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ పరిధిలోకి అంజనాపురం భక్తాంజనేయ స్వామి దేవస్థానం

**దేవాదాయ ధర్మాదయ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత..**




తల్లాడ సెప్టెంబర్,8, ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలంలోని అంజనాపురం (రేచర్ల) గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానంను ప్రభుత్వ దేవాదయ ధర్మాదయ శాఖలోకి స్వాధీనం చేసుకున్నట్లు దేవాదయ ధర్మాదాయ శాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత తెలిపారు. బుధవారం అంజనాపురంలో దేవాలయ పాలకవర్గం సభ్యుల సమక్షంలో ఈ విషయాన్ని ప్రకటించారు. గ్రామస్తులు దేవాలయాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రజావాణి ద్వారా వినతులు అందటంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకనుండి దేవాలయంతో పాటు చుట్టుపక్కల భూములు ప్రభుత్వ దేవాలయ పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. దీనికి గ్రామస్తులందరూ ఆమోద యోగ్యం తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్మినేని ప్రభాకర్, కేతినేని చలపతి, నల్లగొర్ల కృష్ణయ్య, గురజాల వెంకటయ్య, పాముల కృష్ణారావు, చందా వెంకటేశ్వర్లు, అనుమోలు కోటేశ్వరరావు, కిన్నెర వెంకటేశ్వర్లు, గురజాల సుబ్బారావు, కొండా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

## తిమ్మప్ప గౌడ్ మృతదేహానికి సర్పంచ్ రాముడు నివాళి



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 8 ప్రజా కలం:జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన లడ్డు తిమ్మప్ప గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జి. రాముడు వెంటనే మృతుడి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటన్న గౌడ్, ఎన్. రామాంజనేయులు, పెద్ద ఆంజనేయులు, మోహన్ గౌడ్, ఎర్రన్న, గంప వెంకట్రాములు, జమ్మన్న, వార్డు నెంబర్ కుమ్మరి తిమ్మన్న పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస దినోత్సవ సందర్భంగా తల్లాడలో ర్యాలీ

తల్లాడ, సెప్టెంబర్ 8 (ప్రజా కలం న్యూస్):

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా తల్లాడలో ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. తల్లాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ రాజు, ఐకెపి ఎపిఎం రవి కుమార్, తల్లాడ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఇల్లాలు చదువు.. ఇంటికి వెలుగు, చదువుకుంటేనే బంగారు భవిష్యత్.. అంటూ నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐకెపి మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.



## గోదావరి పుష్కరాలకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**- రోజుకు 3 లక్షల మంది భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక**
**- బాసర మాస్టర్‌ప్లాన్ పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




నిర్మల్ సెప్టెంబర్ 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని బాసరతో పాటు జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా రోజుకు సుమారు 2.5 నుంచి 3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే శాఖల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల నిర్వహణ, బాసర నూతన ఆలయ నిర్మాణం, మాస్టర్‌ప్లాన్, ఇరిగేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసర మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా సుమారు రూ.354 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పనులకు 30 నెలల కాంట్రాక్టు వ్యవధి ఉన్నప్పటికీ, పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర, కీలక పనులను ఎనిమిది నెలల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన పరిష్కరించి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పార్కింగ్, రవాణా తదితర మౌలిక వసతులను అవసరమైన స్థాయిలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోజుకు మూడు లక్షల మంది భక్తులకు సరిపడేలా తాగునీటి సరఫరాకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, బ్యాకప్ సదుపాయాలపై విద్యుత్ శాఖ అధికారులు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటు, వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, అవసరమైన చోట వన్‌వే, డైవర్షన్ తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.బాసరతో పాటు జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద అత్యవసర వైద్య సేవలతో కూడిన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాల సమయంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీల పరిధిలో పారిశుధ్య ఏర్పాట్లను పటిష్టం చేయడంతో పాటు, పారిశుధ్య సిబ్బంది, వాహనాలు, చెత్త తరలింపు తదితర అంశాలపై ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. డీపీఓ, డీఎంహెచ్‌ఓలు పరస్పర సమన్వయంతో పనిచేసి పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదేశాల మేరకు బాసరలోని అక్రమ, అనధికార నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో నిర్మాణాల తొలగింపు, భూసేకరణ తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. 24 గంటలపాటు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు, పార్కింగ్ తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని చెప్పారు. బాసర నూతన ఆలయ నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆలయ నిర్మాణ పనులకు సంబంధించిన ప్రస్తుత స్థితి, ప్రతిపాదిత పనులు, భూసేకరణ, ఇరిగేషన్ తదితర అంశాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పుష్కరాలకు వచ్చే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఈఈలు అనిల్, సుభాష్, సందీప్, బాసర ఆలయ ఈఓ అంజనా దేవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## తల్లాడలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలి**
**తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం - కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో సందడి చేసిన తెదేపా జెండాలు**



తల్లాడ. సెప్టెంబర్,8 ప్రజా కలం న్యూస్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా-మధును తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారి ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నుండి వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 700 పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి సత్తా చాటారు. మేల్లాతాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ కాంగ్రెస్ జిందాబాద్.. తాతా మధును సస్పెండ్ చేయాలి.. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ హోరెత్తిన నినాదాలు చేశారు. అక్కడనుండి తల్లాడ పట్టణం చుట్టూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా తాత మధు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ తల్లాడ మండల ఇంచార్జ్ మూడుముంతల గంగరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో గౌరవప్రదంగా ఉండే స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజ్వారంలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యంపై సమీక్ష

**- సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస రెడ్డి**

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో మంగళవారం విద్య, ఆరోగ్యం, అంగన్వాడీ కేంద్రాలు, పారిశుద్ధ్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత పరీక్షలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన



ఫ్యాన్లు, లైట్లు, విద్యుత్ పరికరాలను సర్పంచ్ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. గ్రామంలో పందుల బెడద నివారణకు పందుల యజమానులకు నోటీసులు ఇచ్చి, పందులను గ్రామ పరిధి బయటకు తరలించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం, విద్యతో పాటు గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ బిజ్వారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు మహేష్, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జాతీయ మహాసభలను
# జయప్రదం చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్..**

తల్లాడ, సెప్టెంబర్ 8 (ప్రజా కలం న్యూస్):

నల్గొండలో జరుగు రైతు సంఘం జాతీయ మహాసభలు నవంబర్ 17 నుండి 19 వరకు జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని



రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినైన సుదర్శన్ పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూలంగా చేస్తున్న జీవోలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీవోల వల్ల ఎరువుల ఆన్లైన్ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎరువులు ఆన్లైన్ విధానాన్ని వెంటనే తొలగించి రైతులకు సక్రమమైన పద్ధతుల్లో ఎరువుల్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోతున్న గాని నీరు అందించకుండ రైతులను దిక్కుతో పరిస్థితులలో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇప్పుడు పంటలకు నీరు అందిస్తే కానీ పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు కావున పంటలకు వెంటనే నీటిని అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా 36వ జాతీయ మహాసభల సందర్భంగా 36 మంది రైతులు పంచలతో ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు సేలం సత్యనారాయణ రెడ్డి, సేలం పకీరమ్మ, అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణ కృష్ణయ్య, పులి కృష్ణయ్య, మన్నేపల్లి రామారావు, సత్తెనపల్లి నరేష్, తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: వాసం శ్రీకాంత్**



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజాకలం)

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఆళ్లపల్లి మండలం మర్కోడులో నిరసన కార్యక్రమం చేపట్టారు.మర్కోడు సర్పంచ్ సుతారి రమాదేవి అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించి, తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే నిరసన వ్యక్తం చేసి, తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన, గౌరవప్రదమైన అసెంబ్లీ స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్‌కుమార్‌పై వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం తాతా మధు రాజకీయ సంస్కారానికి అద్దం పడుతుందని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. అధికారాన్ని కోల్పోయిన అక్కసుతో రాజ్యాంగబద్ధ పదవులపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు సహించరని హెచ్చరించారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్, సీనియర్ నాయకులు సుతారి కృష్ణ, మాజీ ఎంపీపీ పడిగె సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందుకుమార్, రాము, మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్, వెంకటాచారి, అశోక్, ముసలయ్య, సమ్మయ్య, సాయి ,రాజు, ప్రశాంత్, భరత్, సంపత్,నవీన్, లాలూ అశోక్,సంతోష్, శేఖర్ మాహిళా నాయకులు కెక్కర్ల సునీత, షేక్ పర్వీన్, తదితరులు పాల్గొన్నారు



# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు 10న చలో హైదరాబాద్

**- లక్ష మందికిపైగా హాజరయ్యేలా కార్యాచరణలో భువనగిరి నుండి పది వేల మంది ఉద్యోగస్తులును తరలించుటకు ఏర్పాట్లు**

**- యాదాద్రి జిల్లా ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ ధరణికోట భగత్**

**బొమ్మలరామారం, సెప్టెంబర్ 08 (ప్రజా కలం)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నీ న్యాయమైన డిమాండ్లేనని,వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ నీ సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని తెలిపారు.సమస్యల పరి ష్కారం కోసం ఈనెల10న ఎల్బీ స్టేడియం లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్'లో భాగంగా హక్కుల సాధన సభలో జిల్లా నుండి వేలాది ఉద్యోగస్తులు పాల్గొంటారు అని వెల్లడించారు బుధవారం రోజున బొమ్మలరామారంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో సభ పోస్టర్ ను జేఏసీ నేతలు ఆవిష్కరించారు ఉద్యోగ,ఉపా ధ్యాయ,పెన్షనర్ సంఘాల నేతలు సమావేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ భగత్ మాట్లాడుతూ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి మూడేండ్లవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నివేదిక తీసుకోలేదన్నారు. ఆరు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని,సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఈహెచ్ఎస్ జీవో అమలు కావడం లేదని,ప్రైవేట్ ఆస్పత్రులు సైతం ఈహెచ్ఎస్ ను అంగీకరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్యామల, ఉపాధ్యా సంఘ నాయకులు యాదయ్య,రమేష్,రాములు, మురళీ ధర్ రెడ్డి,మెడికల్ ఉ హెల్త్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగయ్య, పంచాయతీ రాజ్ శాఖ శ్రీకాంత్ రెడ్డి,శశికాంత్ గౌడ్ టీఎన్జీవో జిల్లా నాయకులు ఖదీర్, శ్రీనివాస్,మహిళా నాయకురాలు శోభ రాణి, పెన్షనర్ సంఘం నుండి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు



# సర్పంచ్‌గా సేవలు.. చదువులో మేటి

## కారేగాం తండా సర్పంచ్‌కు ఓయూ డాక్టరేట్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 08:

ఒకవైపు గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే ఓ గ్రామ సర్పంచ్.. చదువులోనూ మేటి అని నిరూపించుకున్నారు. నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కారేగాం తండా గ్రామ సర్పంచ్ డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ ప్రజాసేవలో కొనసాగుతూనే ఉన్నత విద్యలో రాణించి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) హిందీ విభాగంలో "సమకాలీన హిందీ ఉపన్యాస్ మే సాంప్రదాయిక్ సంఘర్ష్" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు ఓయూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 85వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) వేడుకల్లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొగలయ్య చేతుల మీదుగా రమావత్ లాల్‌సింగ్ అత్యంత అరుదైన ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, పట్టుదలతో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం పట్ల కారేగాం తండా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. లాల్‌సింగ్ సాధించిన ఈ ఘనత గ్రామానికే కాకుండా జిల్లాకే గర్వకారణమని, నేటి తరం యువతకు ఆయన ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ మాట్లాడుతూ.. తన పరిశోధన పూర్తి కావడానికి సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులకు, తన కుటుంబ సభ్యులకు, మిత్రులకు మరియు నిరంతరం అండగా నిలిచిన తండా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యా రంగంతో పాటు, ప్రజాసేవలోనూ మరింత చురుగ్గా పాల్గొని గ్రామాభివృద్ధికి శ్రమిస్తానని ఆయన వెల్లడించారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు, నవీన్ వెంటనే సస్పెండ్ చేయాలి

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు పాక మల్లేష్ యాదవ్**

భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 8 ( ప్రజా కలం )



దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు తాత మధు ,నవీన్ లను శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒక మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల కోసం ప్రజలు ఓట్లు వేసి ఎన్నో కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని ఆయన తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి పని చేయండి. ఏ ప్రభుత్వం జీతం ఇవ్వదు. అలాగే ప్రజల నుంచి ఎన్నుకొని ప్రభుత్వము నుండి ఇప్పటివరకు 22 కోట్ల రూపాయల అవేలన్స్ ప్రభుత్వ సొమ్ముని అనుభవిస్తూ ఒక్కరోజు ప్రజలకు తమ సేవలు అందించకుండా ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న కెసిఆర్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తారు. ప్రజా ప్రభుత్వ పాలనలో దళితులకు గౌరవం అందిస్తే దొరల పాలనలో అది సహించలేక దళిత స్పీకర్ని అవమానించడం సరైన చర్య కాదన్నారు. వెంటనే సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బోధన్‌లో ఉద్రిక్తత

**- హస్తం...గులాబీ నేతల పోటాపోటీ నిరసన**

**- దిష్టిబొమ్మ దహనం.. -పరస్పరం దాడులు..**

**-పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన పరిస్థితి**

బోధన్ సెప్టెంబర్ 8 (ప్రజాకలం): బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల పోటాపోటీ నిరసనలతో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉద్రిక్తత నెలకొంది.



అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఇరుపార్టీల నాయకులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం ఇరువర్గాల మధ్య తోపులాట, పరస్పర దాడులు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. స్పీకర్‌ను అవమానించిన బీఆర్ఎస్ నేతలకు అంబేద్కర్‌కు వినతిపత్రం ఇచ్చే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లు తూము శరత్‌రెడ్డి, ఆదినారాయణ, మీర్ గౌస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంకు దాము, బీఆర్ఎస్ నాయకులు మొబిన్ ఖాన్, బాబా, ముషీర్, గుమ్ముల అశోక్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ ప్రతినిధి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8: జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ లాస్ట్ బస్‌స్టాప్ ప్రాంతానికి చెందిన 29 ఏళ్ల ప్రియాంక ఘౌస్ ఈ నెల 7న రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు.



ఇంటిని ఖాళీ చేసే విషయమై భర్తతో ఆమెకు వివాదం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు భర్తకు చెందిన మొబైల్‌ఫోన్, ఏటీఎం కార్డును వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ అయిందని, బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదుదారు పోలీసులకు తెలిపారు. గతంలోనూ ఆమె ఇంటి నుంచి వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చినట్లు వెల్లడించారు. అయితే ఈసారి ఆమె అదృశ్యం వెనుక ఓ వ్యక్తి ప్రమేయం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

## సమిష్టి కృషితోనే ప్రగతి సాధ్యం

## వేల్పూర్ ఎస్సై సంజీవ్, ఎంపీడీవో రఘురాం

## మహిళా సమాఖ్య నూతన కార్యవర్గానికి సన్మానం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08:

మహిళా సమాఖ్యలో ఉన్న ప్రతి మహిళా ఒక ఆర్థిక శక్తిగా ఎదగాలని వేల్పూర్ ఎస్సై సంజీవ్, ఎంపీడీవో రఘురాం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ... మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది, పలు వ్యాపార రంగాల్లో మహిళలు ఊహించని విధంగా రాణిస్తుండటం అభినందనీయమన్నారు. వ్యాపారాలతో పాటు సామాజిక బాధ్యతగా వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం వంటి భద్రతా నియమాలపై గ్రామ సంఘాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ... సమిష్టి కృషితోనే మహిళా సంఘాల్లో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాఖ్య అధికారుల సూచనలు పాటిస్తూ లాభాల బాటలో పయనించి, ఆర్థిక సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఇటీవల మహిళా సమాఖ్య నూతన నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి సరోజ, కోశాధికారి ప్రవళికలను అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తతో పాటు ఎలక్ట్రికల్ చెత్త పేరుకుపోకుండా డస్ట్‌బిన్‌లను ఉపయోగించేలా చైతన్యం తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మాణిక్యం, ఏపీవో అశోక్, ఐకెపి సాంస్కృతిక సీసీ అష్టగంగాధర్, సీసీలు మురళి, సాయన్న, లక్ష్మి, సరళ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు 10న చలో హైదరాబాద్

**- లక్ష మందికిపైగా హాజరయ్యేలా కార్యాచరణ లో భువనగిరి నుండి పది వేల మంది ఉద్యోగస్తులును తరలించుటకు ఏర్పాట్లు**

**- యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ ధరణికోట భగత్**

**భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 8 ( ప్రజా కలం )**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నీ న్యాయమైన డిమాండ్లేనని, వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ నీ సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని తెలిపారు. సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 10న ఎల్బీ స్టేడియం లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్'లో భాగంగా 'హక్కుల సాధన సభ లో జిల్లా నుండి వేలాది ఉద్యోగస్తులు పాల్గొంటారు అని వెల్లడించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో సభ పోస్టర్ ను జేఏసీ నేతలు ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపా ధ్యాయ, పెన్షనర్ సంఘాల నేతలు సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ౧+జుజీూజ జిల్లా కన్వీనర్ భగత్ మాట్లాడుతూ. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి మూడేండ్లవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నివేదిక తీసుకోలేదన్నారు. ఆరు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఈహెచ్ఎస్ జీవో అమలు కావడం లేదని, ప్రైవేట్ ఆస్పత్రులు సైతం ఈహెచ్ఎస్ ను అంగీకరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీూజ నాయకులు ఆపాల సత్యనారాయణ రెడ్డి, మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ, ఎంఈఓ ప్రభాకర్, ఉపాధ్యా సంఘ నాయకులు యాదయ్య, రమేష్, రాములు లింగయ్య పంచాయతీ రాజ్ శాఖ శ్రీకాంత్ రెడ్డి, శశికాంత్ గౌడ్, జిల్లా నాయకులు ఖదీర్, శ్రీకాంత్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ పెన్షనర్ సంఘం నుండి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# బాచుపల్లి లో నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్ బాచుపల్లి చౌరస్తాలో నిజాంపేట్ సర్కిల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిన్న అసెంబ్లీ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ మహిళ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలు అని చూడకుండా వారిపై తన పోలీసు బలగాలతో దాడి చేయించారు. ఈదాడికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొని భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు హరీష్, కేటీఆర్, కుత్బుల్లాపూర్ కెపి వివేకానంద గౌడ్, అక్రమ అరెస్టుకు నిరసనగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర భారీ ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి, మాజీ కార్పొరేటర్ లు రవి కిరణ్, గాజుల సుజాత, ఆగం రాజు, కాసాని సుధాకర్ బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్లు సయ్యద్ సలీం, అభిషేక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, జలగం చంద్రయ్య, నరసింహారెడ్డి, దూసకంటి వెంకటేష్, మధుసూదన్, ప్రవీణ్, ప్రదీప్, వేముల శ్రీనివాసు, అంజన్ కుమార్ యాదవ్, కురుమూర్తి శాన్వాజ్, ఎండి సలీం, జై రాజు, మల్లేష్ నరసింహ గౌడ్, రాజు మహిళలు అర్పిత, లలిత రెడ్డి, కృష్ణ మంజరి, అంజలి పటేల్, భారతి, శోభ, యశోద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్ నిరసనలు

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం, ఎమ్మెల్సీ పదవి రద్దుకు డిమాండ్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08:

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దూషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు బస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. శాసనసభ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా, పవిత్రమైన ప్రదేశంగా భావిస్తారని అన్నారు. అలాంటి ప్రదేశంలో స్పీకర్‌పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. స్పీకర్‌ను దూషించిన ఘటనపై ఎమ్మెల్సీ తాత మధును శాసన మండలి నుంచి తక్షణమే డిస్మిస్ చేయాలని, ఘటనపై చట్టపరమైన విచారణ జరిపి, వర్తించే నిబంధనలతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. తాత మధుపై కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చెన్న, జిల్లా కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్, బషీరాబాద్ మురళి, నర్సాపూర్ సంజీవ్ యాదవ్, డీసీసీ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కురి దేవేందర్, జైడి శ్రీనివాస్, రఫి, బోనగిరి లక్ష్మణ్, బాల్కొండ యూత్ ఉపాధ్యక్షుడు రిత్విక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్, యూత్ ఉపాధ్యక్షులు శిలేందర్, జగదీశ్, నిమ్మ ప్రసాద్, తక్కురి శేఖర్, సుమన్ పాషా, పట్టణ అధ్యక్షుడు సాల్లూరి గణేష్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు

## - పకడ్బందీ చర్యలు - మండపాల వద్ద డీజేలకు నో

## -8 అడుగుల్లోపు విగ్రహాలకే బాసరలో నిమజ్జనం - భారీ గణనాథులు ఉమ్మెడకు

నిజామాబాద్ (ప్రజాకలం ప్రతినిధి ) సెప్టెంబర్ 8: జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు ప్రజలను కోరారు. వినాయక చతుర్థి, జెండా బాలాజీ జాతర నేపథ్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు పలు సూచనలు చేశారు. అనంతరం సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్‌లను నిషేధించినట్లు స్పష్టం చేశారు. భారీ శబ్దాలతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలని సూచించారు. ఇతరులను కించపరిచేలా లేదా అసభ్యకరంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**విద్యుత్ భద్రతపై అప్రమత్తత**

మండపాల ఏర్పాటులో నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాన్స్‌కో అధికారులకు మండపాల వివరాలు తెలియజేసి, వారి సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**బాసరలో 8 అడుగుల్లోపు విగ్రహాలే..**

8 అడుగుల కంటే తక్కువ ఎత్తున్న గణేష్ విగ్రహాలను మాత్రమే బాసర గోదావరిలో నిమజ్జనానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. అంతకంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాలను ఉ మ్మెడ వద్ద నిమజ్జనం చేయాలని సూచించారు. నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, క్రేన్లు, లైటింగ్, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**శోభాయాత్ర మార్గాల్లో అడ్డంకులు తొలగించాలి**

నిమజ్జన శోభాయాత్ర సాగే మార్గాల్లో వేలాడే విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు వంటి అడ్డంకులను తొలగించాలని అధికారులు ఆదేశించారు. రోడ్లపై గుంతలను పూడ్చి అవసరమైన చోట ప్యాచ్‌వర్క్ చేపట్టాలని సూచించారు. శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎలాంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు.

**సోషల్ మీడియాపై నిఘా**

సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో వదంతులు, రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ**

సాధ్యమైనంత వరకు మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్టించేలా యువతను ప్రోత్సహించాలని అధికారులు కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా సంయమనం పాటించాలని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్వో గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, ఆర్డీఓలు, ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మరాఠ పోలీసుల హల్‌చల్

## -సీనియర్ న్యాయవాది ఇంట్లో సోదాలు?

## -సెర్చ్ వారెంట్ లేకుండానే వచ్చారని ఆరోపణలు

నిజామాబాద్ సెప్టెంబర్ 8 (ప్రజా కలం ప్రతినిధి)

ఓ నిందితుడి కోసం మహారాష్ట్రలోని వార్ధా పోలీసులు నిజామాబాద్ నగరానికి వచ్చి సీనియర్ న్యాయవాది, రిటైర్డ్ డీఎస్పీ బి.మనోహర్ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎలాంటి సెర్చ్ వారెంట్



సోదా చేసేందుకు వచ్చిన వార్ధ పోలీసులు

లేకుండానే ఇంట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారని న్యాయవాది ఆరోపించడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నగరంలోని సుభాష్‌నగర్‌లో అయ్యప్పస్వామి ఆలయం సమీపంలోని మనోహర్ ఇంటికి గత నెల 28న రాఖీ పౌర్ణమి రోజున వార్ధా పోలీసులు మఫ్టీలో వచ్చినట్లు సమాచారం. ఎడపల్లికి చెందిన బీడీ కార్ఖానా టేకేదార్ అత్వెల్లి శ్రీనివాస్‌పై వార్ధాలో కేసు నమోదై ఉ ండగా.. అతడు మనోహర్ ఇంట్లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వచ్చినట్లు తెలిసింది. అనుమతి లేకుండా తన ఇంట్లోకి ప్రవేశించేందుకు పోలీసులు ప్రయత్నించడంతో మనోహర్ మూడో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పలువురు న్యాయవాదులు అక్కడికి చేరుకుని మహారాష్ట్ర పోలీసుల తీరును ప్రశ్నించారు. స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్న అనంతరం, వచ్చిన వారు వార్ధా పోలీసులని గుర్తించినట్లు తెలిసింది. అనంతరం మనోహర్ ఇంట్లో సుమారు నాలుగు గంటలకు పైగా సోదాలు నిర్వహించినట్లు సమాచారం. అయితే నిందితుడు శ్రీనివాస్ అక్కడ లేకపోవడంతో వార్ధా పోలీసులు వెనుదిరిగినట్లు తెలిసింది. సెర్చ్ వారెంట్ లేకుండా సీనియర్ న్యాయవాది ఇంట్లో సోదాలు నిర్వహించారన్న ఆరోపణలపై న్యాయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

# భివండి మహిళ ఉద్యమకారుల సన్నద్ధం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08:

భివండి తెలుగు సంఘం, ఎంటిజెఏసి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం భివండి పద్మనగర్ లో మహిళా ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిళా జన జాగృతి అధ్యక్షులు బొద్దుల



రమాదేవి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భివండిలో "బతుకమ్మ" ఉత్సవాలు, జనజాగ్రణ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ఆమె నెమరు వేశారు. ఎంటిజెఏసి కో-కన్వీనర్ సిరిపురం తిరుపతి మాట్లాడుతూ అనాడు భివండి నుంచి పలు సార్లు తెలంగాణ వెళ్ళి కే.టి.ఆర్, మేధావులైన అల్లం నారాయణ, దేవిప్రసాద్, మల్లేపల్లి లక్ష్మయ్య, ప్రొ.కోదండరాం తదితరులతో తమ బట్టల మిల్లుల వలసజీవుల గాథలను వినిపించిన విషయాల్ని మార్వలెం అన్నారు. మరో సీనియర్ నాయకులు బోగ సుదర్శన్ పద్మశాలి, "కోమల్ సమాచార్" ఎడిటర్ తమ పత్రికను తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసిన విషయాని జ్ఞాపకం చేశారు. సూరత్ ముంబై ప్రతినిధులతో కెకె కమిటి వారిని త్వరలో హైదరాబాద్ వెళ్ళి కలవడానికి సన్నద్ధం అవుతున్నామన్నారు. ఇందులో సింగం దేవిక, శంకరమ్మ, అశ్వినీ, గీతాంజలి, కె. సరోజా, ఉప్పలమ్మ, కళావతి, జర్నలిస్ట్ కరి బాబురావు, ముంబై నుంచి మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

# తమ గుర్తింపు కోసం ఉవేత్తున లేస్తున్న ముంబై ఉద్యమకారులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08:

తెలంగాణ యువజన కార్మిక సంఘం (టియుకెఎస్), ఎంటిజెఏసి ల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ముంబై తెలంగాణ ఉద్యమకారుల సన్నాహక సమావేశం పశ్చిమ బొరివలి నాకా/ అడ్డా వద్ద జరిగింది. ఈ సందర్భంగా టియుకెఎస్ అధ్యక్షులు గాజుల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కెకే కమిటి నియమించిన నిబంధనలకు కట్టుబడి తాము అన్ని రకాల ఆధారాలు సమర్పించనున్నట్లు, తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఎంటిజెఏసి కో-కన్వీనర్ నారపాక లక్ష్మణ్ మహరాజ్, రమేష్ చౌవల్ మాట్లాడుతూ తాము నవీముంబై, భివండి, ముంబై వ్యాప్తంగా అనేక సంఘాలతో సమన్వయం చేస్తూ, త్వరలో ఉ ద్యమకారుల టీం తమ గుర్తింపు హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వాన్ని కలవనున్నట్లు ఈ సందర్భంగా వారు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి టియుకెఎస్ నాయకులు నీరటి భూమన్న, గంగాదరి లక్ష్మణ్, బండి సత్యనారాయణ, కన్నె పూర్ణచందర్, కొప్పుల వెంకటేష్, కాశయ్య మహరాజ్, మూలనివాసి మాలజీ పాల్గొని జై తెలంగాణ! జైజై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.



# వరల్డ్ ఫిజియోథెరపీ డే కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమీషనర్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08: ఫిజియోథెరపీ సేవలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకం వరల్డ్ ఫిజియోథెరపీ డే వేడుకల్లో రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో నిజామాబాదు జిల్లా ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్.,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వరల్డ్ ఫిజియోథెరపీ డే ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఫిజియోథెరపీ రంగంలో నిపుణులు అందిస్తున్న సేవలను అభినందించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ,ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ప్రమాదాలు ,గాయాలు , శస్త్రచికిత్సలు , కీళ్ల మరియు కండరాల సమస్యలు , నడకకు సంబంధించిన ఇబ్బందులు తదితర సమస్యల నుంచి కోలుకోవడంలో ఫిజియోథెరపీ చికిత్స ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత జీవన విధానంలో శారీరక శ్రమ తగ్గిపోవడం , ఎక్కువ సమయం కూర్చుని పనిచేయడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలతో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో తగినంత శారీరక వ్యాయామం , నడక మరియు ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు , ఫిజియోథెరపిస్టులు , ఆరోగ్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా రోగులకు కేవలం చికిత్స అందించడం మాత్రమే కాకుండా , వారు తిరిగి సాధారణ జీవన విధానానికి చేరుకునేలా పునరావాసంలో ఫిజియోథెరపిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ రంగంలో సేవలందిస్తున్న నిపుణులు, వైద్యులు మరియు సిబ్బందికి వరల్డ్ ఫిజియోథెరపీ డే శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వైద్య రంగానికి చెందిన నిపుణులు మరింత కృషి చేయాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమం సందర్భంగా ఫిజియోథెరపీ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం ఇచ్చినటువంటి దాతలకు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నిజామాబాదు మేయర్ ఉమా రాణి ,డాక్టర్ శివకుమార్ ఫిజియోథెరపీ ప్రెసిడెంట్, డాక్టర్ అశ్విని జోషి వైస్ ప్రెసిడెంట్ , డాక్టర్ ప్రమోద్ కుమార్ జనరల్ సెక్రెటరీ,డాక్టర్ కీర్తి గుప్తా ట్రెజరర్ మరియు ఫిజియోథెరపిస్టులు , వైద్యులు ,ఆరోగ్య సిబ్బంది , విద్యార్థులు , నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థలం అమ్మకం ఆరోపణలు అవాస్తవం

## - రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలి

## - కోటార్మూర్ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (VDC) స్పష్టీకరణ

నిజామాబాద్, సెప్టెంబరు 08:
( ప్రజా కలం ప్రతినిధి)

కోటార్మూర్ గ్రామ శివారు లోని మండల పద్మశాలి సంఘం ఆవరణలో ఉన్న 1200 గజాల స్థలానికి సంబంధించి కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) ప్రతినిధులు స్పష్టం చేశారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సదరు స్థలం గ్రామం ఏర్పడిన నాటి నుంచే కేవలం గ్రామ ఉమ్మడి అవసరాల కోసం కేటాయించబడిందని తెలిపారు. గ్రామాభివృద్ధి



కమిటీ పరిధిలో ఉన్న ఈ స్థలాన్ని ఎవరో వ్యక్తిగతంగా అమ్ముకున్నారంటూ వస్తున్న ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామాభివృద్ధి కమిటీని రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని హితవు పలికారు. గ్రామ ప్రయోజనాలే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వీడీసీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: నిజామాబాద్ సీపీ సాయి చైతన్య

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 08:

ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.



సాయి చైతన్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 12వ తేదీన (12-09-2026) జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కోర్టుల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ వివాదాలు, సివిల్ డిస్ప్యూట్లను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో, రాజీ మార్గంలో సులభంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా.. పక్షాల మధ్య శాంతియుత వాతావరణం పెంపొందుతుందని సీపీ వివరించారు. న్యాయస్థానాల్లో కేసులు ఉన్న కక్షిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ వివాదాలను త్వరితగతిన ముగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతి: నివాళులర్పించిన సీపీ సాయి చైతన్య

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 08:

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అకాల మరణం చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ సేవలు మరవలేనివని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య (ఐపీఎస్) కొనియాడారు. ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్‌లో నిర్వహించిన శ్రద్ధాంజలి ఘటనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖకు ప్రమోద్ కుమార్ అందించిన సేవలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం తోటి సిబ్బందికి ఆదర్శనీయమన్నారు. ప్రజల రక్షణ కోసం, శాఖ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది సేవలను పోలీస్ శాఖ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సీపీ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.





# పీఐబీ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి

**- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియాదే కీలక పాత్ర**

**- అహ్మదాబాద్‌లో తెలంగాణ మీడియా బృందం పర్యటన**



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా కలం ప్రతినిధి)**

కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు క్షేత్రస్థాయి అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పీఐబీ ద్విముఖ వారధిగా పనిచేస్తోందని పీఐబీ అహ్మదాబాద్ ఏడీజీ సిద్ధార్థ్ బోడ్కే అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక భాగస్వామి అని పేర్కొన్నారు. గుజరాత్‌లో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ పీఐబీ ఆధ్వర్యంలో తెలంగాణకు చెందిన 10 మంది మీడియా ప్రతినిధుల బృందం గుజరాత్‌లో పర్యటిస్తోంది. పర్యటన తొలిరోజు అహ్మదాబాద్‌లోని పలు కీలక మౌలిక వసతుల కేంద్రాలు, విద్యాసంస్థలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించింది.

**కొచ్‌రాబ్ ఆశ్రమంలో..**

పర్యటనలో భాగంగా మహాత్మాగాంధీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగివచ్చిన అనంతరం ఏర్పాటు చేసిన చారిత్రక కొచ్‌రాబ్ ఆశ్రమాన్ని మీడియా బృందం సందర్శించింది. స్వాతంత్ర్యోద్యమంలో ఆశ్రమం పోషించిన పాత్ర, గాంధీజీ ఆలోచనలకు అది అందించిన వేదిక, దాని చారిత్రక ప్రాధాన్యాన్ని ప్రతినిధులకు వివరించారు.

**సీఈపీటీ విశ్వవిద్యాలయంలో..**

అనంతరం ఆవాస ప్రణాళిక, డిజైన్ రంగాల్లో ప్రముఖమైన సీఈపీటీ విశ్వవిద్యాలయాన్ని బృందం సందర్శించింది. విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ప్రొఫెసర్ బర్జోర్ మెహతా, అధ్యాపకులు ప్రొఫెసర్ సాశ్వత్ బందోపాధ్యాయ, ప్రొఫెసర్ శాలిని సిన్హా, ప్రొఫెసర్ శివానంద్ స్వామి, ప్రొఫెసర్ సేజల్ పటేల్‌తో సమావేశమయ్యారు. పట్టణ ప్రణాళిక, రవాణా వ్యవస్థలు, సుస్థిర ఆవాస నిర్వహణ, వాస్తుశిల్ప రంగాల్లో చేపడుతున్న పరిశోధనలు, బహుళ విభాగాల విద్యాబోధనపై చర్చించారు.

**హైస్పీడ్ రైలు పనుల పరిశీలన**

నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్) కార్యాలయాన్ని సందర్శించిన బృందం.. సబర్మతి హైస్పీడ్ రైల్ మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ను పరిశీలించింది. ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు పనుల పురోగతిని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ డీజీఎం ఆదిత్య సింగ్, ప్రజా సంబంధాల అధికారి అరుణ్ బరోట్ వివరించారు. సబర్మతి మల్టీమోడల్ హబ్ ద్వారా హైస్పీడ్ రైల్ టెర్మినల్‌ను భారతీయ రైల్వేలు, అహ్మదాబాద్ మెట్రో రైల్, బీఆర్‌టీఎస్‌తో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఒక రవాణా మార్గం నుంచి మరో మార్గానికి సులభంగా మారేలా ఈ హబ్‌ను రూపొందించారు. ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, పార్కింగ్ వసతులు, హరిత భవన ప్రమాణాలు ఇందులో ప్రత్యేకతలుగా ఉన్నాయి.



# ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

**- పీఆర్‌సీ, పెండింగ్ డీఏలు, పదోన్నతులపై టీఈజేఏసీ నిరసన**

**- 10న 'చలో హైదరాబాద్' విజయవంతం చేయాలని పిలుపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా కలం ప్రతినిధి)**

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ (టీఈజేఏసీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీజీఓస్ అధ్యక్షుడు కృష్ణాయాదవ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు, నిరసనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో నిరసనలు చేపట్టినట్లు టీఈజేఏసీ నాయకులు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే**

ఉద్యోగులకు సంబంధించిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పదోన్నతులు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. హెచ్‌ఓడీ కార్యాలయాల్లో 12.5 శాతం కోటాను అమలు చేయడంతో పాటు ఇతర ఉద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల హాజరు**

కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ హైదరాబాద్ సెంట్రల్ యూనియన్ నుంచి వెంకట్, టీఈజేఏసీ సభ్యుడు, ఐఅండ్‌పీఆర్ ఫోరం అధ్యక్షుడు నాగులపల్లి వెంకటేశ్వరరావు, టీజీఓస్ ఫోరం జాయింట్ సెక్రటరీ వనజ, టీఎన్‌జీఓస్ ఐఅండ్‌పీఆర్ ఫోరం అధ్యక్షుడు జితేందర్, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ బి బ్లాక్ అధ్యక్షుడిగా రొట్టెల ధరణ్ కుమార్

**మల్కాజిగిరి సెప్టెంబర్ 08(ప్రజా కలం ప్రతినిధి)**

మల్కాజిగిరి నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రొట్టెల ధరణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ధరణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా



ధరణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు సహకారంతో నియోజకవర్గంలో ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మల్కాజిగిరి పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె. శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, నాయకులు గుండా నిరంజన్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, సిహెచ్. కౌశలేష్, యూసఫ్ బాయ్‌తో పాటు పార్టీ పెద్దలందరికీ ధరణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న డా. తులసి వెంకట రమణాచార్యులు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 08(ప్రజా కలం ప్రతినిధి):**

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగం నుంచి 'ఆచార్య మసన చెన్నప్ప రచనలు -- పరిశీలన' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందినట్లు మల్కాజిగిరికి చెందిన డా. తులసి వెంకట రమణాచార్యులు తెలిపారు. డా. చంద్రశేఖర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆయనకు డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ సంస్థ చైర్మన్ డా. కృష్ణ ఎం. ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుమార్ ములుగరం ఆధ్వర్యంలో స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. తులసి వెంకట రమణాచార్యులు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు అధ్యాపకులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఇస్నాపూర్‌లో అక్రమాలకు అడ్డెక్కడ?..

**- మున్సిపాలిటీ నిబంధనలు గాలికి!..**

**- అక్రమ నిర్మాణాలపై నోటీసులతోనే సరి!..**

**- ఫిర్యాదులపై మౌనం! -అధికారుల పర్యవేక్షణ ఏది?..**





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8(ప్రజా కలం) ప్రతినిధి**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ తీరుపై స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు ఒక విధంగా ఉంటే.. క్షేత్రస్థాయిలో నిర్మాణాలు మరో విధంగా సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమాలను అడ్డుకోవడం లో ఎందుకు జాప్యం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు ప్రారంభమైన సమయంలోనే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, నిర్మాణాలు కొనసాగిన తర్వాత నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..

**ఫిర్యాదులు వస్తున్నా.. చర్యలు ఏవీ?..**

ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ వాటిపై అధికారులు తీసుకున్న చర్యలేంటో స్పష్టత లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులపై కేవలం నోటీసులు జారీ చేయడం, ఆ తర్వాత నిర్మాణాల పరిస్థితిని పర్యవేక్షించకపోవడం వల్ల అక్రమ నిర్మాణదారులకు మరింత ధైర్యం వస్తోందని ఆరోపిస్తున్నారు. అనుమతులకు మించి అంతస్తులు నిర్మించడం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు..

**చూసీచూడనట్లేనా?..**

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యవేక్షణ చేస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక కారణమేంటని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు నిద్రమత్తులో ఉన్నారా? లేక అక్రమ నిర్మాణాలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**ఉన్నతాధికారులు స్పందించాలి..**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నోటీసులతో సరిపెట్టకుండా అక్రమ నిర్మాణాలను అడ్డుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ఇకనైనా మేల్కొంటారా? లేక నోటీసుల పేరుతోనే వ్యవహారం కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే..

# భావప్రకటన స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం

**-టీయుడబ్ల్యూజే ప్రదర్శనలో**

**ముక్తకంఠంతో హెచ్చరించిన జర్నలిస్టులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (ప్రజా కలం ప్రతినిధి)** దేశంలో భావాప్రకటన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను హరించేందుకు పాలకులు ప్రయత్నిస్తే ప్రజాస్వామికావాదుల నుండి ప్రతిఘటన తప్పదని జర్నలిస్టులు హెచ్చరించారు. ఢిల్లీలో విధినిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులపై పోలీసుల దాడి, అక్రమ కేసు, అరెస్టును నిరసిస్తూ మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జర్నలిస్టులు, ప్రజాస్వామికావాదులు కొవ్వొత్తులతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బషీర్ బాగ్ లోని టీయుడబ్ల్యూజే కార్యాలయం నుండి ప్రాంభమైన ఈ నిరసన ప్రదర్శన, నిజాంకాలేజీ మీదుగా జగజీవన్ రాం విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు సీనియర్ పాత్రికేయులు, ప్రజాస్వామికవాదులు ప్రసంగించారు. ప్రజాస్వామిక ఈ దేశంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్ఛను ఖునీ చేస్తూ, తమకు అనుకూలమైన విధానాలను ఎన్డియే ప్రభుత్వం అవలంబించడం అప్రజాస్వామికమని సీనియర్ పాత్రికేయులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ ఆందోళన వ్యక్తం చేసారు. ఐదు రోజుల క్రితం ఢిల్లీలో విధినిర్వహణ లో ఉన్న మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన మహిళా జర్నలిస్టులు షాహిన్ ఖాన్, నఫీజా ఖాన్ లపై పోలీసులు దాడి చేయడం, వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఈ సభలో పాల్గొన్న పలువురు సూచించారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు అన్నారు. మహిళా జర్నలిస్టులకు న్యాయం చేయడంతో పాటు, ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# సబితకు సీఎం క్షమాపణ చెప్పాలి

## - అనుచితంగా ప్రవర్తించిన పోలీసులను సస్పెండ్ చేయాలి
## -మహేశ్వరంలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



మహేశ్వరం, సెప్టెంబరు 8 (ప్రజాకలం): మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిపై జరిగిన ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు మహేశ్వరం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టాయి. సోమవారం నిర్వహించిన నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సబితా ఇంద్రారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులను సస్పెండ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు.

**మహిళా గౌరవాన్ని కాపాడాలి**

ప్రజలకు సేవలందిస్తున్న మహిళా ప్రజాప్రతినిధి పట్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. ఇది కేవలం ఒక నాయకురాలికి జరిగిన అవమానం కాదని, మహిళా గౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. రాజకీయంగా భేదాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనకు బాధ్యులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ప్రజాప్రతినిధుల పట్ల మర్యాదను కాపాడాల్సిన ప్రభుత్వం, పోలీసు యంత్రాంగమే ఇలాంటి ఘటనలకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు.

**'మహిళా గౌరవాన్ని కాపాడాలి'**

'మహిళా గౌరవాన్ని కాపాడాలి.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి' అంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యదర్శి మూర్కుంట్ల అరవింద్‌శర్మ, ఉపాధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, హనుమగళ్ల చంద్రయ్య, మండల, డివిజన్ అధ్యక్షులు ఆంగోత్ రాజునాయక్, అర్కల కామేశ్‌రెడ్డి, రామిడి రామిరెడ్డి, జల్లెల్ల లక్ష్మయ్య, పీఏసీఎస్ ఛైర్మన్లు మంచే పాండు యాదవ్, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, పి.సుధాకర్‌రెడ్డి, డి.వెంకటేశ్వరరెడ్డి, మునగపాటి నవీన్, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

### భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ముందస్తు సమాచారం తప్పనిసరి
### మెదక్ జిల్లా ఎస్పీ. డి . వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ సెప్టెంబర్ 08(ప్రజాకలం ప్రతినిధి)



గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని వారు కోరారు. మండపాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలపడం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు సులభంగా అవుతాయని తెలిపారు. ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎలాంటి రుసుము లేదని పేర్కొన్నారు. నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా **http://policeportal.tspolice.gov.in/index.htm** వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందించాలని వారు సూచించారు. మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజా రవాణాకు,అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని వారు సూచించారు. మండపాలు,శోభాయాత్రల్లో డీజేలు, టపాసులు వినియోగించరాదని,ఇతరుల మనోభావాలను కించపరిచే నినాదాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని వారు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

## గజ్వేల్‌లో ఉచిత వైద్య శిబిరం.. 500 మందికి వైద్య పరీక్షలు

### కిమ్స్-సన్‌షైన్, ఐఎంఏ వైద్యుల ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

గజ్వేల్:08 సెప్టెంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు,గజ్వేల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యులు శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.శిబిరంలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ నివేదిత,గైనకాలజిస్ట్



డాక్టర్ హవ్య, ఆంకాలజిస్ట్ డాక్టర్ నవ్య,ఫెర్టిలిటీ నిపుణులు డాక్టర్ గరీమ,ఆర్థోపెడిక్ డాక్టర్ కిషోర్ కారుమూరి,పల్మనాలజిస్ట్ డాక్టర్ రఘునాథరెడ్డి,మెడికల్ గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ వరుణ్,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ శ్రీధర్,యూరాలజిస్ట్ డాక్టర్ ప్రణీత్,వాస్కులర్ నిపుణులు డాక్టర్ శేఖర్‌రెడ్డి,కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొని రోగులను పరీక్షించారు.శిబిరంలో సుమారు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన టెస్టులు చేయడంతో పాటు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులను సైతం పంపిణీ చేశారు.వివిధ రకాల అనారోగ్య సమస్యలకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ వైద్యుల నుంచి సలహాలు పొందేందుకు ప్రజలకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడింది. కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ మార్కెటింగ్ విభాగానికి చెందిన అజయ్ ఠాకూర్, కాశమైన సందీప్ కుమార్,ఉదయ్ కుమార్‌తో పాటు ఆస్పత్రి వైద్య సిబ్బంది,గజ్వేల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఉచిత వైద్య సేవలను పలువురు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయంతో సాగు ఖర్చులు తగ్గుతాయి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 8:

రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించడంతో పాటు భూసారం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఆత్మ గజ్వేల్ డివిజన్ ఛైర్మన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. పెద్ద ఆరేపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవామృతం, కషాయాలు వంటి సహజ వనరులను వినియోగించాలని సూచించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య కృష్ణ, ఉపసర్పంచ్ వీరేష్, ఆత్మ డైరెక్టర్ జానీ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్, ఏఈఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.



## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 08, ప్రజా కలం ప్రతినిధి:

ప్రమాదంలో కుడికాలు కోల్పోయి గత ఐదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడు తిరుమాల్‌కు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ చొరవతో కృత్రిమ కాలు అమర్చారు. గుంటూరుకు చెందిన తిరుమాల్ విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంలో కుడికాలు కోల్పోయారు. అప్పటి నుంచి రోజువారీ పనులు చేసుకోవడానికే తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని నరేష్, మెరుగు శివకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. తిరుమాల్ పరిస్థితిని తెలుసుకున్న శివకృష్ణ వెంటనే స్పందించి అవసరమైన సహాయం అందించేందుకు భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునరావాస కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించారు. వారి సహకారంతో తిరుమాల్‌కు కృత్రిమ కుడికాలు (ఆర్టిఫిషియల్ రైట్ లెగ్) అందేలా చర్యలు చేపట్టారు. మంగళవారం కృత్రిమ కాలును అమర్చడంతో తిరుమాల్‌లో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా చేసుకునే అవకాశం లభించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికీ సహకారం చేసిన భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, టెక్నీషియన్లు రఘు, మధు, స్వామి, చింతల విజయ్ కుమార్, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు దివ్యాంగుల తరఫున మెరుగు శివకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### రూ.35 లక్షల విలువైన 60 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
### ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందే వరకు విశ్రమించం
### మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబరు 8 (ప్రజాకలం): ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన 60 చెక్కులను, మొత్తం రూ.35 లక్షల విలువతో మంగళవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తోందన్నారు. పేదలు, వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాల విషయంలో ఇబ్బందులు ఎదురైనా, వైద్య సహాయం అవసరమైనా, ఇతర ప్రజా సమస్యలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేయాలని సూచించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఆ అభివృద్ధి ఫలాలు మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి చేరే వరకు విశ్రాంతి లేకుండా పనిచేద్దామని అన్నారు.

ప్రజల ఆశీర్వాదాలతో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని లక్ష్మారెడ్డిని కోరారు.

## సిద్ధేశ్వర సిద్ధులగుట్టలో ప్రత్యేక పూజలు

### అభిషేకంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబరు 8 (ప్రజాకలం): శంషాబాద్ వెండికొండ సిద్ధేశ్వర సిద్ధులగుట్ట స్వామివారి జాతర చివరి రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు,



స్థానిక బీజేపీ నాయకులతో కలిసి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్ధేశ్వర సిద్ధులగుట్ట జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలకు అభినందనలు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను అభినందించారు.

ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించకుండా, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నందీశ్వర్ పంతులు, బతుకు శ్రీనివాస్‌యాదవ్, జగ్జీవన్‌రెడ్డి, కమలమ్మ, వీరేందర్‌రెడ్డి, ధన్పాల్‌రెడ్డి, బండి శ్రీకాంత్‌యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, హర్షిత్‌రెడ్డి, సిద్ధు ముదిరాజ్, శివారెడ్డి, గిరి, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, గౌతమ్‌తో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ, మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబితపై ఘటనను ఖండించిన తేజ నాయక్

### అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

మహేశ్వరం, సెప్టెంబరు 8 (ప్రజాకలం): తెలంగాణ అసెంబ్లీ వద్ద మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిపై జరిగిన ఘటనను దావూద్‌గూడ ఉపసర్పంచ్




ఆర్.తేజ నాయక్ తీవ్రంగా ఖండించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం, పోలీసు అధికారులు గౌరవంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను, మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.సబితా ఇంద్రారెడ్డికి జరిగిన అవమానం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని తేజ నాయక్ పేర్కొన్నారు. ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# పటాన్‌చెరులో గులాబీ గర్జన

## - బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి నిరసనగా భారీ ఆందోళన

## - కాంగ్రెస్‌పై యాదమ్మ మహిపాల్ రెడ్డి ఫైర్..



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (ప్రజా కలం) ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ పటాన్‌చెరులో బీఆర్ఎస్ మహిళా శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శాంతి యుతంగా నిరసన చేపడుతుంటే కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాడి ప్రజాస్వామ్యానికే మచ్చ అని విమర్శించారు. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టులు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆడబిడ్డలకు పోరాటాలు కొత్త కాదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. పటాన్‌చెరు గడ్డపై భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ మహిళా దండుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు మార్మోగాయి. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిరంతర పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశాయి..

# దళిత స్పీకర్ కు అవమానమా?

## - దళిత స్పీకర్ పై వ్యాఖ్యల దుమారం..

## - పటాన్ చేరు లో కాంగ్రెస్ నిరసన..



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (ప్రజా కలం) ప్రతినిధి**

దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అవమానకర వ్యాఖ్యలపై పటాన్‌చెరులో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచే ధైర్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, అవసరమైతే ప్రజాక్షేత్రంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని కాంగ్రెస్ నేతలు ఘాటుగా హెచ్చరించారు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ యువ జన ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పటాన్‌చెరు డివిజన్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం కాదని,రాజ్యాంగ స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని అవమానించడమేనని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయనపై కఠిన చర్యలు తీసుకుని ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ.రాజ్యాంగం కల్పించిన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు.హద్దులు దాటి వ్యక్తిగత విమర్శలు చేస్తే ప్రజాక్షేత్రంలోనే గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.దళిత స్పీకర్‌ను అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పారు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ నేతలు తాతా మధుకు ఘాటు హెచ్చరిక జారీ చేశారు.వెంటనే క్షమాపణ చెప్పకపోతే నిరసనలను మరింత ఉద్ధృతం చేసి,ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేపూరి శివానందంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన,మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# జీఓ 97పై విద్యార్థుల రణభేరి!

## - పటాన్‌చెరులో రోడ్డెక్కిన పాలిటెక్నిక్ విద్యార్థులు..

## - సీఎం డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు..




**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (ప్రజా కలం) ప్రతినిధి**

జీఓ నంబర్ 97ను రద్దు చేయాలనే డిమాండ్‌తో పటాన్‌చెరులో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు భగ్గుమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తూ, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. జీఓ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీఓ 97ను రద్దు చేయాలని, విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు హెచ్చరించారు. విద్యార్థుల రాస్తారోకోతో పటాన్‌చెరు ప్రధాన రహదారిపై కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీఓ 97 అంశంపై విద్యార్థుల ఆందోళన పటాన్‌చెరులో హాట్‌టాపిక్‌గా మారింది..

# మర్కుక్‌లో 'డప్పుల' దుమారం.. బీఆర్ఎస్ ధర్నా భగ్నం

## - పోలీసులతో బీఆర్ఎస్ శ్రేణుల తోపులాట..

## మాదాసు శ్రీనివాస్, దేవి రవీందర్, కరుణాకర్ అరెస్ట్



**గజ్వేల్ నియోజకవర్గం :08 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా మారింది.నిరసనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,ఎంపీటీసీ లా ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మర్కుక్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్‌ను అరెస్ట్ చేసినట్లు నాయకులు తెలిపారు.

**"కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు ఒక్క డప్పు మోగితే.."**

ధర్నాలో మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కుట్ర జరుగుతోందని ఆరోపించారు.కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు ఎందుకు మోహరించారని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఉండాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఫామ్‌హౌస్ వద్ద ఎందుకు ఉన్నారని, అక్కడ వారికి ఏం పని అని నిలదీశారు."కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు ఒక్క డప్పు మోగితే.. రేవంత్‌రెడ్డి ఇంటి ముందు లక్ష డప్పులతో చావు చప్పుళ్లు చేస్తాం" అని మాదాసు శ్రీనివాస్ హెచ్చరించారు.

**"ఇది ప్రజా పాలనా.. ఎమర్జెన్సీ పాలనా?"**

ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన "ఇది ప్రజా పాలనా? ఎమర్జెన్సీ పాలనా?"అని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలబడి నిరసన చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ద్వారా వారి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.ప్రతిపక్షాల నిరసనలకు ఒక న్యాయం,అధికార పార్టీ కార్యక్రమాలకు మరో న్యాయం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన హక్కులు ఉండాలని,నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోకూడదని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. ప్రజా పాలన పేరుతో పోలీసుల అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద చోటుచేసుకుంటున్న పరిణామాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, తెలంగాణ డీజీపీ ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు."అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని ఆయన స్పష్టం చేశారు.ధర్నా సందర్భంగా చోటుచేసుకున్న తోపులాట, వాగ్వాదంతో కొద్దిసేపు మర్కుక్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీసులు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి క్రమంగా అదుపులోకి వచ్చింది.

# అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాన్ని అణచలేరు

## - రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోంది..

## - మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం: బీఆర్ఎస్ నేత





గజ్వేల్:08సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో అణచివేసేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నాయకుడు తీవ్రంగా విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉంటే బీఆర్ఎస్ నిర్వహిస్తున్న రైతు దీక్షలు, ఆందోళనలకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని చేతబట్టి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నప్పటికీ,కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేయవచ్చని, అదే తరహాలో తెలంగాణలో ప్రతిపక్ష నాయకులు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి వస్తే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మహిళా నాయకులను సైతం పట్టించుకోకుండా నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే అసెంబ్లీ వద్ద ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిర్వహిస్తున్న రైతు దీక్షలను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.నిజంగా ప్రజాపాలన అందిస్తూ ప్రజలకు మంచి చేసి ఉంటే ఆందోళనలకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి బదులుగా అరెస్టులు, నిర్బంధాలతో ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ వ్యవహారాలను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

అధికార మార్పు అనంతరం ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునే కాలం ముందుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.తెలంగాణ ప్రయోజనాలను,ప్రజల భవిష్యత్తును పణంగా పెట్టి అక్రమాలకు పాల్పడితే ప్రజలు ఓటు ద్వారా సమాధానం చెబుతారని అన్నారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని,కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ఓ వ్యక్తి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైనం-ఆ వ్యక్తిపై కేసు నమోదు

మెదక్ సెప్టెంబరు 08(ప్రజాకలం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఓ వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేశాడు.ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయాలో విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అసభ్యకరమైన, అవమానకరమైన పదజాలంతో సెల్ఫోన్లో వీడియోగా చిత్రీకరించి, ఆ వీడియోను వాట్సాప్ స్టేటస్లో పెట్టుకోవడంతోపాటు ఇతరులకు వాట్సాప్ ద్వారా షేర్ చేసినట్లు కొల్చారం మండలం రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొండ కృష్ణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# దేశ్ కి నేత రాహుల్ గాంధీ

## - రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేయడమే మన ఏకైక లక్ష్యం

## -డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 08( ప్రజా కలం):

రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేయడమే ఏకైక లక్ష్యం గా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం లో జరిగిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎన్నికకోసం ఏర్పాటుచేసిన సంఘటన్ సృజన్ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందునుండి దేశ ప్రజలకు సేవ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు నిచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ లింగం నాయక్ మాట్లాడుతూ ఆదివాసీలు, యానాదిలు, చెంచులు మొదటినుండి కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతీ గిరిజనుడి కి గుర్తింపు ఇచ్చేందుకు సంఘటన్ సృజన్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా కమిటీ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్, ఇంచార్జ్ కిషన్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలి
- విగ్రహ ఏర్పాటు, మండప నిర్మాణం, ఊరేగింపు, నిమజ్జనానికి పోలీస్ శాఖ అనుమతులు ఉండాలి
-కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు
- మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు

కందుకూర్, సెప్టెంబర్ 08, (ప్రజా కలం)

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండప నిర్వాహకులు, ఉత్సవ కమిటీలకు పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. ఈ మేరకు మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి ఆధ్వర్యంలో కందుకూర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వి. చందర్ సింగ్ ఏఈ వేణుగోపాల్ పాల్గొన్నారు. సుమారు 250 మంది ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

పోలీసుల సూచనలు:

1. అనుమతులు తప్పనిసరి: విగ్రహ ఏర్పాటు, మండప నిర్మాణం, ఊరేగింపు, నిమజ్జనానికి పోలీస్ శాఖ




అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. తెలంగాణ పోలీస్ పోర్టల్ లో 2026 గణేష్ ఉత్సవాలకు సంబంధించిన ఇంటిమేషన్ సౌకర్యం అందుబాటులో ఉంది.

రాకపోకలకు ఆటంకం వద్దు

మండపాలను ప్రధాన రహదారులు, ఇరుకైన వీధులు, ఆసుపత్రుల వద్ద, అత్యవసర మార్గాలను అడ్డుకునేలా ఏర్పాటు చేయరాదు.

విద్యుత్, అగ్ని భద్రత

నాణ్యమైన వైర్లు, ఎంసిబి లు వాడాలి. అనధికార విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దు. మండపం వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బస్తాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలి.

సీసీటీవీ వాలంటీర్లు

జనసమ్మర్థం ఎక్కువగా ఉండే మండపాల వద్ద సీసీటీవీ లు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులతో వాలంటీర్లను నియమించాలి.

శబ్ద కాలుష్య నియంత్రణ

లౌడ్ స్పీకర్లను అనుమతించిన సమయం, పరిమితికి లోబడే వాడాలి. రెచ్చగొట్టే, అభ్యంతరకర పాటలు ప్రసారం చేయరాదు. హైకోర్టు మార్గదర్శకాలు పాటించాలి.

శాంతిభద్రతలు

మండపాల వద్ద మద్యం సేవించి గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విరాళాలను బలవంతంగా వసూలు చేయరాదు.

సోషల్ మీడియా జాగ్రత్తలు

తప్పుడు వార్తలు, వదంతులు, వివాదాస్పద పోస్టులు ప్రచారం చేయవద్దు. అనుమానాస్పద సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.

నిమజ్జనం, పర్యావరణం

నిమజ్జన ఊరేగింపులో పోలీసులు సూచించిన మార్గాలు, సమయాన్ని పాటించాలి.

వీలైనంత వరకు మట్టి విగ్రహాలనే వాడాలి. నిమజ్జనం తర్వాత పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్, విద్యుత్, అగ్నిమాపక, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏసీపీ జానకి రెడ్డి సూచించారు.




# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 08.

కాంగ్రెస్ నాయకులు ఫామ్‌హౌస్ ముట్టడికి ప్రయత్నించినా అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ రాయపోల్ మండల ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర శర్మ, రాష్ట్ర యువజన విభాగం నాయకులు హన్మండ్ల రాజిరెడ్డి, ఇప్ప దయాకర్ అన్నారు. మంగళవారం రాయపోల్‌లో ఆందోళనకు ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార, ప్రతిపక్షాలకు వేర్వేరు న్యాయాలు ఉండకూడదని, చట్టం అందరికీ సమానంగా వర్తించాలని అన్నారు. అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయపెట్టలేరని, ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమని ఇస్తారి, మురళిగౌడ్, భార్గవ్, కొంగరి స్వామి, మంతూరు వెంకట్రాంరెడ్డి, భాగ అన్నగారి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తాతా మధును బర్తరఫ్ చేయాలి.

## తాతా మధుపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి : గజ్వేల్ రామచంద్రం.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 08.

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పీఠం గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి ప్రతి ప్రజాప్రతినిధి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యక్తిగత, అవమానకర వ్యాఖ్యలు సభా మర్యాదలకు భంగం కలిగించేలా ఉండకూడదని పేర్కొన్నారు. తాతా మధు వ్యాఖ్యలపై వీడియో రికార్డులు, వాస్తవాలను పరిశీలించి, సభా నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రం కోరారు.

# అక్రమాలు పాల్పడుతున్న ప్రైవేట్ ఏజెన్సీలను రద్దు ఇయ్యాలి

-అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకంలో అక్రమాలు.
-ఏజెన్సీలకు వత్తాసు పలుకుతున్న అధికారులను సస్పెండ్ చేయాలి మోకాళ్లతో నిరసన
- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి డిమాండ్




సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 08 ( ప్రజా కలం):

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలను రద్దు చేయాలని ఏజెన్సీలకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారులని ఉద్యోగం నుంచి తొలగించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా మోకాళ్ళతో నిరసన తెలిపిన అనంతరం సూపరిడెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో మెడికల్ కళాశాల, ప్రభుత్వ హాస్పిటల్లో నోటిఫికేషన్ లేకుండా ఏజెన్సీలు తన ఇష్టానుసారంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో అక్రమాలకు పాల్పడ్డా ఇప్పటివరకు ఏజెన్సీలపైన ప్రభుత్వము చర్యలు తీసుకోకపోవడం కారణమేంటని అన్నారు ప్రభుత్వ అధికారులు ఏజెన్సీలకు వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలు రద్దు చేయాలి ఇప్పటివరకు ఒక్క 197 పోస్టులలో అక్రమాలకు నిలయంగా ప్రభుత్వ ఉద్యోగులు తయారయ్యారు తప్ప ఇంకోటి కాదని అన్నారు ఒక్కొక్క ఉద్యోగానికి 3, లక్షల నుండి 5 లక్షల రూపాయలు తీసుకొని వాళ్లకు ఆర్డర్ కాపీలు ఇస్తున్నారు తప్ప నిజమైన లబ్ధిదారులకు మాత్రం ఉద్యోగాలు రావడం లేదని అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరు మీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అందులో పని చేస్తున్న అధికారులు ఎవరికి చెప్పకుండా ఏజెన్సీలకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, యాదగిరి, సదానందం నాగరాజు, రమేష్, రమాదేవి మరియమ్మ, భాగ్యలక్ష్మి, సునీత తొక్కు బాయ్, మంజుల, రాజేష్, తదితరులు పాల్గొన్నారు




# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నిరసన

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 08(ప్రజా కలం ప్రతినిధి):**

దళిత స్పీకర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్, మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దళితుడు స్పీకర్‌గా ఉంటే ఓర్చుకోలేని కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరుకావడం లేదని విమర్శించారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనను వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని, దళిత బంధు పథకం అమలు చేస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. అయితే వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఈ కార్యక్రమంలో చెప్పారు. దళిత వ్యతిరేక విధానాలను అవలంబించిన బీఆర్ఎస్.. ఇప్పుడు స్పీకర్‌పై అక్కసు వెళ్లగక్కుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యేలు, కేటీఆర్ వీధి రౌడీలాగా నిరసనలు చేపట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ మంద భాస్కర్,బ్లాక్ అధ్యక్షులు ధరన్,బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, సతీష్ కుమార్,పిట్టల శ్రీనివాస్,బాబు సత్యనారాయణ, సంతోష్ రాందాస్ ముదిరాజ్,రామచందర్ డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి,వైనాల ప్రవీణ్,వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు,మంద భాస్కర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్,పుష్పలత,సయ్యద్ మబ్బు, ఫరూక్,సురేష్ సింగ్,కన్నె మల్ల నాగరాజు,ధరణి కుమార్,చెన్న రెడ్డి,అరుణ్,బ్రహ్మయ్య, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డప్పులతో దండయాత్ర

- రేవంత్ ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ బిగ్ వార్నింగ్!
- కేసీఆర్ ఫామ్‌హౌస్ ఘటనపై సింగాయిపల్లిలో మహాధర్నా.. వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
- వేలాది డప్పులతో త్వరలో రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం
-కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడికి కాంగ్రెస్ నేతలను ఎస్కార్ట్ చేయడం దారుణం..
-శాంతియుతంగా నిరసన తెలిపిన వారినే అరెస్ట్ చేస్తారా?: వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం: 08సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)

అధికారాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడికి కాంగ్రెస్ నాయకులను పోలీసు ఎస్కార్ట్‌తో తీసుకెళ్లడం,మరోవైపు శాంతియుతంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. హైదరాబాద్--కరీంనగర్ రాజీవ్ రహదారిపై సింగాయిపల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వైపు వెళ్తున్న వారిని అడ్డుకోవాల్సిన పోలీసులు అందుకు విరుద్ధంగా వ్యవహరించారని, నిరసనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. తనను సైతం అరెస్టు చేసి బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారని వంటేరు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకున్నారని ఆరోపించారు.

**'చావు రాజకీయాలు చేయొద్దు'**

కేసీఆర్ మరణాన్ని కోరుతూ కొందరు కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. "రేవంత్‌రెడ్డీ.. చావు రాజకీయాలు చేయొద్దు. దమ్ముంటే కేసీఆర్ చేసిన అభివృద్ధితో పోటీ పడి రాజకీయాలు చేయాలి" అని అన్నారు. వ్యక్తిగత దూషణలు,చావు రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన వైకుంఠ ధామాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

**'రేవంత్‌ది దుర్మార్గపు పాలన'**

రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగవుతోందని వంటేరు ఆరోపించారు.ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడం,హౌస్ అరెస్టులు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను నిర్బంధిస్తూ కాంగ్రెస్ నాయకులకు పోలీసు ఎస్కార్ట్‌లు ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రస్తుతం జరుగుతున్న ప్రతి పరిణామానికి సమాధానం చెబుతామని వంటేరు పేర్కొన్నారు.



**'గజ్వేల్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాదు'**

ఇలాంటి ఘటనలు పునరావృతమైతే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులను ప్రజలు రాజకీయంగా ప్రశ్నిస్తారని వంటేరు అన్నారు. గజ్వేల్‌లో కాంగ్రెస్‌కు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. వేలాది డప్పులతో త్వరలో రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి,ఎంపీపీలు లతా రమేష్‌గౌడ్, బాల్‌రెడ్డి,యువజన అధ్యక్షులు నాగరాజు,శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కృష్ణారెడ్డి, గంగిశెట్టి రవి, సత్యనారాయణగౌడ్, బాబుల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.